ప్రజాశక్తి

మంగళవారం 25 ఫిబ్రవరి 2025 8 పేజీలు

గుంటూరు

పల్నాడు

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి నేటితో తెర

హైకోర్టు ప్రాంగణంలో న్యాయవాదులను కలిసి ఓట్లు అభ్యర్థిస్తున్న కెఎస్ లక్ష్మణరావు

కూటమి అభ్యర్థి తరుపున జోరుగా ప్రలోభాలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ ఈనెల 27న జరగనుండగా ప్రచారం మంగళవారంతో ముగియనుంది. పోటీలో ఉన్న అభ్యర్థులు దాదాపు నెలరోజుల పాటు ▶ 2లో

ఎమ్మెల్సీ లక్ష్మణరావుపై దుష్ప్రచారం

ఎలక్షన్ ఆఫీసర్, డిజిపి, కలెక్టర్‌కు ఫిర్యాదు

ప్రజాశక్తి-గుంటూరు

కృష్ణా-గుంటూరు పట్టభద్రుల స్థానానికి పోటీ చేస్తున్న తనపై సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్న వారిపై కేసులు నమోదు చేసి, నిందితులపై చర్యలు తీసుకోవాలని పిడిఎఫ్ అభ్యర్థి, సిట్టింగ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు కోరారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి గుంటూరు వచ్చినప్పుడు హెలిప్యాడ్ వద్ద ప్రజా సమస్యలపై వినతిపత్రం ఇస్తున్న సందర్భంలో కిందపడిన ఒక పేపర్ తీసుకుంటుంటే జగన్ కాళ్లు పట్టుకుంటున్నట్లు చిత్రీకరించి సోషల్ మీడియాలో దుష్ప్రచారం చేస్తున్నారని పేర్కొన్నారు. గత మూడు పర్యాయాలుగా ఎమ్మెల్సీగా అనేక ప్రజా సమస్యలపై అవిరళ కృషి చేశానన్నారు. ఎన్నికల్లో రాజకీయ లబ్ధి కోసం తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారిని కోరారు. 'పాదాలపై పడిన కె.ఎస్.లక్ష్మణరావు' అని ఓటర్లలో గందరగోళం సృష్టించి లబ్ధి పొందాలనే దురుద్దేశంతో కొంతమంది సోషల్ మీడియా వేదికగా దుష్ప్రచారం చేస్తున్నారని, వీటిపై విచారణ జరిపి బాధ్యులైన వ్యక్తులపై తగు చర్యలను తీసుకోవాలని రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారికి వినతిపత్రం ఇచ్చారు. ఈ మేరకు లక్ష్మణరావు తరుపున ఆయన చీఫ్ ఎలక్షన్ ఏజెంట్ ఎన్.రమేష్‌బాబు సోమవారం చీఫ్ ఎలక్షన్ ఆఫీసర్‌కు, డిజిపికి, గుంటూరు కలెక్టర్‌కు, ఎస్‌పికి సోమవారం ఫిర్యాదు చేశారు.

మిర్చియార్డులో పంటను పరిశీలించి రైతులతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ఆ ధరకు బదులు ఇంత పురుగు మందు ఇవ్వండి..

- ప్రభుత్వం ప్రకటించిన క్వింటాళ్ రూ.11,781పై రైతుల ఆగ్రహం
- గుంటూరు మిర్చియార్డులో పంటను పరిశీలించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు - తమ ఆవేదనను వెళ్లబోసుకున్న రైతులు
- రైతులను ఆత్మహత్యల్వైపు ప్రభుత్వం నెడుతోందని విమర్శ
- రూ.20 వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్

2లో

ఒకరికోసం మరొకరు

విద్యుదాఘాతంతో నలుగురు దుర్మరణం

ప్రజాశక్తి-పెదకాకాని

ఒకరి తరువాత మరొకరు... ఇలా వరుసగా నలుగురు కార్మికులు విద్యుదాఘాతానికి గురై మృత్యువాత పడ్డారు. పెదకాకానిలోని కాళీబాబా ఆశ్రమంలో సోమవారం సాయంత్రం జరిగిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. పొట్టకూటి కోసం వచ్చిన ముగ్గురు కార్మికులు, సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు వచ్చిన మరొకరు ఈ ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. వార్త మెయిన్‌లో...

మహంకాళిరావు

ఏకుల రాజేష్

వేటగిరి బాలయ్య

మందాడి కాళిబాబు

ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల పరిహారమివ్వాలి : సిపిఎం

ప్రజాశక్తి-గుంటూరు

పెదకాకాని మండలంలోని కాళీ గార్డెన్స్ గోశాల వద్ద సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ సందర్భంగా ఆ పని చేస్తున్న ముగ్గురు కార్మికులు, మరొక వ్యక్తి కరెంటు షాక్ వల్ల మృతి చెందిన నేపథ్యంలో వారి కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని సిపిఎం గుంటూరు జిల్లా కమిటీ డిమాండ్ చేసింది. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వై.నేతాజి సోమవారం ఒక ప్రకటన జారీ చేశారు. మృతులకు సంతాపం, కుటుంబీకులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ప్రభుత్వం స్పందించి ఒక్కో కుటుంబానికి రూ.25 లక్షల పరిహారం ఇవ్వాలని, ఇళ్ల స్థలం, ఇతర సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు.

సంబరాలకు ముస్తాబవుతున్న ప్రభలు

కమ్మవారిపాలెం ప్రభ (ఫైల్)

అమీన్‌సాహెబ్ పాలెం ప్రభ (ఫైల్)

కావూరు ప్రభ (ఫైల్)

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర పండుగైన కోటప్పకొండ తిరునాళ్ల అంగరంగ వైభవంగా జరగనుంది. గ్రామాల నుండి ప్రభలు ఇప్పటికే బయలుదేరుతున్నాయి. తిరునాళ్లలో కేటాయించిన ప్రత్యేక ప్రదేశంలో 22 భారీ విద్యుత్ ప్రభలు, 78 మొక్కుబడి ప్రభలు కొలువుదీరనున్నాయి. ప్రతిఏటా కోటప్పకొండ తిరునాళ్లకు పల్లెల్లో పోటాపోటీగా ప్రభలను నిర్మిస్తారు. ఒక్కోప్రభ 90 అడుగులకు పైగా ఎత్తులో రూపుదిద్దుకుంటోంది. స్థానిక సంస్కృతి, సంప్రదాయాలకు ఈ ప్రభలు అద్దం పడతాయి. తిరునాళ్లకు నెలరోజుల ముందు నుంచే గ్రామాల్లో భారీ విద్యుత్ ప్రభల సందడి మొదలవుతుంది. ఊరంతా కలిసి ప్రభ పనుల్లో పాల్గొంటారు. ఒక్కో ప్రభ నిర్మాణ ▶ 2లో

శివారెడ్డి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుంటూరు

సింహాద్రి శివారెడ్డి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు నిర్మిస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు అన్నారు. సోమవారం బ్రాడీపేటలోని సిపిఎం జిల్లా కార్యాలయంలో సింహాద్రి శివారెడ్డి 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో శివారెడ్డి పాల్గొన్నారని, ▶ 2లో

సభలో మాట్లాడుతున్న వి.శ్రీనివాసరావు

ప్రజలందరి సమస్యలపై పోరాడే లక్ష్మణరావును గెలిపించండి

ప్రజాశక్తి - అమరావతి

ఎమ్మెల్సీ ఎన్నికలకు ఈ నెల 27న జరిగే పోలింగ్‌లో పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావుకు ప్రథమ ప్రాధాన్యత ఓటేసి గెలిపించాలని సిఐటియు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు జి.రవిబాబు కోరారు. లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ మండల కేంద్రమైన అమరావతిలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో ప్రజాసంఘాలు సోమవారం ప్రచారం చేశాయి. రవిబాబు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ ఉద్యోగులు, ప్రైవేటు ఉపాధ్యాయులు, రైతులు, కూలీలు, ఇతర రంగాల కార్మికులు, నిరుద్యోగులు, విద్యార్థుల సమస్యలపై పూర్తి అవగాహన ఉన్న లక్ష్మణరావు పలుమార్లు వాటిని శాసన మండలిలో ప్రస్తావించి పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. ప్రభుత్వాల విధానాల వలన ప్రజల మీద భారాలు పడినప్పుడు ప్రజల తరపున చట్టసభల్లో వాటిపై ప్రశ్నించారన్నారు. నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాల కోసం ఉచిత కోచింగ్‌లు ఇస్తూ ప్రభుత్వాలు వివిధ గ్రూపుల డీఎస్సీ నోటిఫికేషన్లు ఇవ్వాలని ఆందోళనలు పోరాటాలు సంఘీభావాలు లాంటి ఉద్యమాలలో పాల్గొన్నారని తెలిపారు. అన్ని రంగాల ప్రజల సమస్యలపై పనిచేస్తున్న లక్ష్మణరావును గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బి.సూరిబాబు, ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) నాయకులు జి.సురేష్, ఆవాజ్ నాయకులు సయ్యద్ మోహిద్దీన్ పాల్గొన్నారు.

ప్రభ పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : కోటప్పకొండ తిరునాళ్ల సందర్భంగా నరసరావుపేట మండలంలో ఉప్పలపాడులో ముస్తాబవుతున్న 90 అడుగుల ప్రభ నిర్మాణ పనులను సోమవారం ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు ప్రారంభించారు. వివాదాలు లేకుండా వేడుకలు చేసుకోవాలని కోరారు.

శివారెడ్డి స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ జిల్లా ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారని అన్నారు. పార్టీని మితవాద, అతివాద, విచ్ఛిన్నకర శక్తుల వైపు కొట్టుకుపోకుండా నిలబెట్టారని అన్నారు. రైతు నాయకునిగా రైతాంగ సమస్యల పరిష్కారానికి కృషి చేశారని, భూమిలేని పేదలకు భూమి కావాలని ఉద్యమాలు చేశారని చెప్పారు. ముఖ్యంగా మంగళగిరి నియోజకవర్గంలో పేదలకు ఇళ్ల స్థలాలు, ఇళ్ల పట్టాలు ఇవ్వాలని ఆందోళన చేశారని, అదే విధంగా తన కుటుంబం యావత్తు పార్టీ వైపు నిలబెట్టారాని, తన చివరి శ్వాస వరకూ పార్టీ అభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేశారు. సిపిఎం జిల్లా కార్యదర్శి వై.నేతాజీ మాట్లాడుతూ కార్యకర్తల గుర్తించడంలో, వారిని తీర్చిదిద్దడంలో శివారెడ్డి ముఖ్య పాత్ర పోషించారన్నారు. మంగళగిరి నియోజక వర్గంలో అన్ని గ్రామాల్లో పార్టీ అభివృద్ధికి కృషి చేశారన్నారు. గ్రామాల్లో కుల, మత, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా పనిచేశారని చెప్పారు. పంచాయతీ ఎన్నికల్లో రిజర్వేషన్ల విధానం రాకమునుపే అన్ని సామాజిక తరగతుల వారికి ప్రాతినిధ్యం ఉండే విధంగా చూశారన్నారు. ప్రస్తుతం ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని, వారి సమస్యల పరిష్కారానికి ప్రజా ఉద్యమాలు నిర్మించడమే శివారెడ్డికి ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకర్‌రెడ్డి, నాయకులు వై.కేశవరావు, ఎం.సూర్యరావు, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు కె.నళినికాంత్, నాయకులు వై.కృష్ణకాంత్ పాల్గొన్నారు.

ఆ ధరకు బదులు ఇంత పురుగు మందు ఇవ్వండి..

- ప్రభుత్వం ప్రకటించిన క్వింటాళ్ రూ.11,781పై రైతుల ఆగ్రహం
- గుంటూరు మిర్చియార్డులో పంటను పరిశీలించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు - తమ ఆవేదనను వెళ్లబోసుకున్న రైతులు
- రైతులను ఆత్మహత్యల్యవైపు ప్రభుత్వం నెడుతోందని విమర్శ
- రూ.20 వేలకు కొనుగోలు చేయాలని డిమాండ్

మిర్చియార్డులో పరిశీలన అనంతరం రైతుల సమస్యలపై విలేకర్లతో మాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

క్వింటాళ్ మిర్చికి రూ.20 వేల ధర కల్పించి ప్రభుత్వం కొనుగోలు చేయకుంటే తమకు ఆత్మహత్యలే శరణ్యమని రైతులు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు ఎదుట వాపోయారు. గుంటూరు మిర్చి యార్డును సోమవారం సందర్శించిన శ్రీనివాసరావు... రైతులతో వివిధ అంశాలపై చర్చించగా తమ సమస్యలు, ఇబ్బందులను రైతులు వివరించారు. ప్రభుత్వం ప్రకటించిన రూ.11,781 ధర అసలు సరిపోదని, భవిష్యత్తులో కూడా ధర పెరగకుండా ప్రభుత్వ ఇలా నిర్ణయం తీసుకోవడం సరికాదనాని రైతులు తెలిపారు. ఈ ధర ఇచ్చే బదులు పురుగు మందు డబ్బా ఇవ్వడం మేలని మండిపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎకరాకు 20 క్వింటాళ్ల దిగుబడి వచ్చినా సగటు ధర రూ.9 వేల వల్ల రూ.1.80 లక్షలు మాత్రమే వస్తుందని చెప్పారు. ఇప్పటికే తాము ఎకరాకు రూ.2 లక్షలకు పైగా ఖర్చు చేశామన్నారు. గతేడాదితో పోల్చుకుంటే ఎకరాకు రూ.రెండు లక్షలు నష్టమన్నారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ రైతుల తరుపున సిపిఎం పోరాడుతుందన్నారు. క్వింటాళ్‌కు రూ.20 వేల ధర చెల్లించి నాఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా ప్రభుత్వమే కొనాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత పరిస్థితిని అధిగమించకుంటే రైతులు ఆత్మహత్యలకు పాల్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఎగుమతులు బాగున్నా వ్యాపారులు మిర్చి కొనుగోలుచేయడం లేదని, రైతుల కష్టాలపై అధికార యంత్రాంగం దృష్టి పెట్టాలని, ప్రభుత్వం సీరియస్‌గా స్పందించాలని డిమాండ్ చేశారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె.ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం నుంచి చేయూత కొరవడిందన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు సీజన్లు ముగిసినా ఇంత వరకు పెట్టుబడి సాయం రూ.20 వేలు అందలేదన్నారు. రాష్ట్రంలో 103 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించినా సంబంధిత రైతులకు సాయం అందలేదన్నారు. కనీసం ఇన్‌పుట్ సబ్సిడీ కూడా ఇవ్వలేదని విమర్శించారు. పరిశీలనలో సిపిఎం రాష్ట్ర నాయకులు వై.కేశవరావు, గుంటూరు జిల్లా కార్యదర్శి వై.నేతాజీ, నగర కార్యదర్శి కె.నళీనీకాంత్, రైతుసంఘం జిల్లా కార్యదర్శి కె.అజయ్ కుమార్, అవాజ్ రాష్ట్ర కార్యదర్శి ఎంఎ.చిష్టి, బి.ముత్యాలరావు పాల్గొన్నారు.

సంబరాలకు ముస్తాబవుతున్న ప్రభలు

(మొదటి పేజీ తరువాయి)

వ్యయం రూ.30-35 లక్షల వరకు ఉంటుంది. గతంలో ఎడ్లతో ప్రభను తరలించేవారు. నేడు ట్రాక్టర్ల ద్వారా తరలిస్తున్నారు. ప్రభ పగ్గాలు పట్టేందుకు వందలాది మంది పాల్గొంటారు. రథం ఇరుసు విరిగితే వెంటనే తయారు చేసేందుకు సంబంధిత పనివారు అందుబాటులో ఉంటారు. రంగు రంగుల లైట్లు, వీటిని వెలిగించే విధానం చూపరులను కట్టి పడేస్తుంది. ప్రభల నిర్మాణంలో గ్రామాలకు గ్రామాలు పోటీ పడతాయి. ఈ ప్రభల్లో పోసకూర్పు ప్రభలు, మండపాల ప్రభలు, టిక్కీల ప్రభలు, విద్యుత్ ప్రభలు, బాల ప్రభలు ఇలా వివిధ రకాలుగా ఉంటాయి. సాధారణ ప్రభలు అధిక సంఖ్యలో కొండకు తరలివస్తాయి. ప్రభలపై తిరునాళ్లలో సంగీత విభావరి, నృత్యాలు నిర్వహిస్తారు. నరసరావుపేట మండలంలోని యలమంద, గురవాయపాలెం, ఉప్పలపాడు, కాకాని గ్రామాల నుంచి భారీ విద్యుత్ ప్రభలు కొండకు తరలివస్తున్నాయి.

ఈ ప్రభలదే ప్రత్యేకత..

కోటప్పకొండ తిరుణాళ్లలో చిలకలూరిపేట ప్రాంత ప్రభలకు ప్రత్యేకత ఉంది. కావూరు, అప్పాపురం, అమీన్‌సాహెబ్‌పాలెం, గోవిందాపురం, కమ్మవారిపాలెం, యడవల్లి, మద్దిరాల, బొప్పూడి, పురుషోత్తమపట్నం గ్రామాల్లో రెండ్రోజుల ముందే పూర్తిచేసి ప్రభలను నిలుపుతారు. క్రమం తప్పకుండా కోటప్పకొండకు ప్రభను నిర్మించే కావూరు ప్రభ 78 వసంతాలను పూర్తిచేసుకుని కోలాహలంగా కొండకు బయలుదేరందుకు సిద్ధమైంది. నాదెండ్ల మండలంలోని అవిశాయిపాలెం, అప్పాపురం గ్రామాలకు చెందిన భారీ విద్యుత్ ప్రభలను గ్రామస్తులు సిద్ధం చేశారు. తిరునాళ్ల రోజున ఉదయం 10 గంటల నుంచి ఈ ప్రభలను ఊరేగింపుగా తరలించనున్నారు.

ప్రభల తరలింపు సందర్భంలో తప్పెట దరువులతో సందడి

ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారానికి నేటితో తెర

(మొదటి పేజీ తరువాయి)

విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మరోకొద్ది గంటల్లో ప్రచారం ముగియనుండటంతో అభ్యర్థులు తుది విడత ప్రచారాన్ని ముమ్మరం చేశారు. ఇంటింటి ప్రచారంపై దృష్టి సారించారు. రెండు ఉమ్మడి జిల్లాల పరిధిలో 33 నియోజకవర్గాల్లో 3,47,116 మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికలకు సంబంధించి మొత్తం 483 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా ఏర్పాట్లలో అధికారులు తలమునకలై ఉన్నారు.

ఈ ఎన్నికల్లో ప్రధాన పోటీ పిడిఎఫ్ అభ్యర్థి అయిన సిట్టింగ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, టిడిపి కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ మధ్య నెలకొంది. కెఎస్.లక్ష్మణరావు, ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఇప్పటికే విస్తృత ప్రచారం నిర్వహించారు. అధికార పార్టీ తరుపున ఆలపాటి రాజేంద్రప్రసాద్ సర్వశక్తులు ఒడ్డుతున్నారు. అధికార బలం, అంగబలం, ఆర్థిక అంశాలతో ప్రచారం చేయగా అధికార పార్టీ నాయకుల మద్దతతో పాటు టిడిపి చేర్పించిన అదనపు ఓట్లతో గెలుపునకు ప్రయత్నిస్తున్నారు. అంతేగాక అధికార పార్టీ ఎమ్మెల్సీగా మీకు మేలు చేయగలనని ఓటర్లను ఆకర్షించే ప్రయత్నం చేస్తున్నారు. పోస్టింగ్‌లు, బదిలీలు, ఆర్థిక అంశాలతో ఓటర్లకు టిడిపి వర్గాలు ఎరవేస్తున్నాయి. అయితే 14 ఏళ్ల ఎమ్మెల్సీగా వివాదాలకు దూరంగా ఉన్న లక్ష్మణరావు ప్రజా సంఘాలు, ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, అంగన్‌వాడీ, ఆశా వర్కర్లు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు, రైతు, కౌలు రైతు సంఘాలు, చేనేత కార్మికులు, స్కీం వర్కర్ల మద్ధతుతో ప్రచారం కొనసాగిస్తున్నారు. నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ పేద, మధ్య తరగతి ప్రజలకు చేదోడు వాదోడుగా నిలుస్తారన్న పేరుంది. వివిధ తరగతుల ప్రజా సమస్యలపై వివిధ వేదికలపై స్పందించడం, వాటి పరిష్కారానికి కృషి చేయడం వల్ల ప్రజలతో ఉన్న సత్సంబంధాలు లక్ష్మణరావుకు కలిసి వస్తున్నాయి. కూటమి ప్రభుత్వంపై ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగుల్లో నెలకొన్న అసంతృప్తి కూడా లక్ష్మణరావుకు అనుకూలంగా మారనుంది. ఈ నేపథ్యంలో ప్రచారంలో కెఎస్ లక్ష్మణరావుపై సోషల్ మీడియాతో టిడిపి వర్గాలు దుష్ప్రచారాన్ని ఒక మార్గంగా ఎంచుకున్నాయి. ఈ తప్పుడు ప్రచారాన్ని లక్ష్మణరావు, ఆయనకు మద్దతిస్తున్న ప్రజా సంఘాల వారు దీటుగా తిప్పికొట్టారు. ఎన్నికల కమిషన్‌కు, జిల్లా అధికారులకు ఫిర్యాదు చేశారు.

గ్రామీణ పర్యాటకం అభివృద్ధికి కృషి అవసరం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని టూరిజం అండ్ హాస్పిటలిటి మేనేజ్మెంట్ విభాగంలో 'సోషల్, ఎకనమిక్ ఇంపాక్ట్స్ ఆఫ్ రెస్పాన్సిబుల్ రూరల్ టూరిజం ఇన్ ఇండియా' అంశంపై రెండ్రోజుల జాతీయ వర్క్‌షాపు సోమవారం ప్రారంభమైంది. పారంభ సదస్సుకు యూనివర్సిటీ ఆర్ట్స్ కామర్స్ అండ్ లా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సురేష్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడారు. సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందాలంటే రూరల్ టూరిజంను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. తమిళనాడు సెంట్రల్ యూనివర్సిటీ ప్రొఫెసర్ ఎ.రఘు మాట్లాతడుతూ ప్రతి పల్లె నాగరికత వైపు పయనించాలంటే రూరల్ టూరిజం ప్రధాన భూమిక పోషించాలన్నారు. కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ డీన్ లిప్రొఫెసర్ శివరాం ప్రసాద్‌లి మాట్లాడుతూ ఆర్థిక ప్రగతికి రథచక్రాలు పల్లెటూర్లు అని రూరల్ టూరిజం ద్వారా స్థిరమైన ఆర్థిక అభివృద్ధి జరుగుతుందని చెప్పారు. తొలుత విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్, ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ లిడాక్టర్ రేగిడి మణిభూషణ్ వివిధ పర్యాటక కార్యక్రమాలను వివరించారు. అనంతరం ఇండియన్ ఇన్ఫర్మేషన్ సర్వీస్, ఆంధ్రప్రదేశ్ దూరదర్శన్ విభాగ అధిపతి (విజయవాడ) డాక్టర్ జి. కొండలరావు మాట్లాడారు.

పోలింగ్ సామగ్రిని సిద్ధం చేయాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లలో భాగంగా పోలింగ్ సిబ్బందికి అందించాల్సిన బ్యాలెట్ బాక్సులు, స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ ఫారాలతో కూడిన కిట్లను సోమవారం స్థానిక జెడ్పీ కార్యాలయంలో రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సంయుక్త కలెక్టర్ ఏ.భార్గవ్ తేజతో కలసి పరిశీలించారు. మెటీరియల్ మేనేజ్మెంట్ , బ్యాలెట్ బాక్సుల నోడల్ అధికారి అయిన జిల్లా పరిషత్ సిఇఓ జ్యోతిబసును బ్యాలెట్ బాక్సులకు సీరియల్ నెంబర్లు వేసి వాటిని పోలింగ్ స్టేషన్ల వారీగా సిద్ధం చేయాలని కలెక్టర్ సూచించారు. అలాగే పోలింగ్ నిర్వహణకు సంబంధించి పోలింగ్ సిబ్బందికి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ద్వారా అందించాల్సిన స్టాట్యుటరీ, నాన్ స్టాట్యుటరీ ఫారాల కిట్లను ఎలాంటి పొరపాట్లు లేకుండా సిద్ధపరచాలన్నారు. స్థానిక ఏ.సీ కళాశాలలో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ద్వారా ఫిబ్రవరి 26వ తేదీ ఉదయం నుండి బ్యాలెట్ బాక్సులు, పోలింగ్ మెటీరియల్‌ను పోలింగ్ సిబ్బందికి అందించాల్సి వున్నందున అందుకు తగ్గ ఏర్పాట్లను ముందస్తుగా పూర్తి చేయాలన్నారు. పరిశీలన కార్యక్రమంలో డిఆర్ఓ షేక్.ఖాజావలి, జెడ్పీ సిఇఓ జ్యోతిబసు, ఎలెక్షన్ సిబ్బంది పాల్గొన్నారు.

బ్యాలెట్ బాక్సులు పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

ఉండవల్లి పంపిగ్ హౌస్‌ను పరిశీలిస్తున్న కమిషనర్

వేసవిలో నీటి ఎద్దడి రాకుండా చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో రానున్న వేసవిలో త్రాగునీటి సరఫరాలో ఏ సమస్య రాకుండా ఇంజినీరింగ్ అధికారులు తగిన ముందస్తు చర్యలు తీసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఇంజినీరింగ్ అధికారుల్ని ఆదేశించారు. కమిషనర్ కమిషనర్ ఉండవల్లి పంపింగ్ హౌస్‌ను పరిశీలించి అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వేసవిలో నీటి ఎద్దడి రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని, ఉండవల్లి పంప్‌హౌస్, తక్కెల్లపాడు హెడ్ వాటర్ వర్క్స్ దగ్గర ఇంజినీరింగ్ అధికారులు ప్రత్యేక దష్టి సారించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. ఇప్పటికే రిజర్వాయర్ల వారీగా త్రాగునీటి పైప్ లైన్ల లీకుల మరమత్తులు పూర్తి చేయాలని ఆదేశించామని తెలిపారు. పర్యటనలో ఎస్ఈ నాగమల్లేశ్వరరావు, ఈఈ కోటేశ్వరరావు, డిఈఈ శ్రీనివాస్, ట్యాక్స్ పేయర్స్ అసోసియేషన్ నాయకులు నారయణరెడ్డి, అంజిరెడ్డి పాల్గొన్నారు.

బకాయిలు చెల్లించకుంటే హోర్డింగుల తొలగింపు..

నగర పాలక సంస్థకు చెల్లించాల్సిన మీడియా డివైజ్ డిస్‌ప్లే ఫీజు బకాయిలను మార్చి 15వ తేదీలోపు ఏజెన్సీల వారు చెల్లించాలని, లేని పక్షంలో సదరు హోర్డింగ్‌లను తొలగించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. సోమవారం అడ్వర్టైజింగ్ ఏజెన్సీలతో, అధికారులతో కమిషనర్ బాకాయిలపై సమావేశం నిర్వహించారు. ఏజెన్సీలవారు నగరంలో నూతనగా హోర్డింగ్‌లు ఏర్పాటు చేయాలంటే ముందుగా జీఎంసి నుండి అనుమతి తీసుకోవటానికి దరఖాస్తు చేసుకోవాలన్నారు. సదరు సమావేశంలో సిటీప్లానర్ రాంబాబు, డి.సి.పి సూరజ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

మహాశివరాత్రికి ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి - తెనాలి

మహాశివరాత్రి ఉత్సవాల సందర్భ ంగా అమృతలూరు మండలం గోవాడ బాల కోటేశ్వర స్వామి ఆలయం వద్ద, చేబ్రోలు మండలం క్వారీ తిరునాళ్ల వద్ద విద్యుత్ శాఖకు సంబంధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు విద్యుత్ ఈఈ వివి చిరంజీవి సోమవారం తెలిపారు. విద్యుత్ సంబంధించి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా రెండు దేవాలయాల వద్ద విద్యుత్ శాఖ పర్యవేక్షణలో కాల్ సెంటర్లు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భక్తులు కూడా సహకరించాలని ప్రభలను తరలించే క్రమంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన కోరారు.

క్వారీ తిరునాళ్ల సందర్శకులకు పోలీసుల సూచనలు

ప్రజాశక్తి చేబ్రోలు

వడ్లమూడి క్వారీ తిరునాళ్ళ సందర్భంగా వాహనదారులకు గుంటూరు జిల్లా పోలీస్ అధికారులు, సూచనల ప్రకారం సోమవారం ప్రెస్ మీట్ నిర్వహించి, చేబ్రోలు పోలీసులు సూచనలు చేశారు. గుంటూరు నుండి తెనాలి వైపు వెళ్ళు వాహనాలు బుడంపాడు అండర్ పాస్ నుండి ఎడమ వైపుగా తక్కెళ్ళపాడు – ఉప్పలపాడు– కొలకలూరు– నందివెలుగు మీదుగా వెళ్లాలని, మరలా తిరిగి అదే దారిలో రావాలని సూచనలు చేశారు. గుంటూరు నుండి పొన్నూరు వైపు వెళ్ళు వాహనాలు బుడంపాడు అండర్ పాస్ నుండి కుడి వైపుగా ఏటుకూరు బైపాస్ నుండి ప్రతిపాడు – పెదనందిపాడు– కాకుమాను మీదుగా పొన్నూరు వెళ్లాలని, మరలా అదే దారిలో రావాలని సూచనలు చేశారు.గుంటూరు నుండి తిరునాళ్ళకు వెళ్ల వాహనాలు నారాకోడూరు మినీ బైపాస్ మీదుగా తిరునాళ్ళ వద్దకు చేరుకోవాలని, తిరిగి వెళ్ళు వాహనాలు వేజెండ్ల అడ్డరోడ్డుకు ఎదురుగా ఉన్న రోడ్డు నుండి చేబ్రోలు చేరుకుని రెడ్డి పాలెం – లేమల్లె పాడు – ఏటుకూరు మీదుగా గుంటూరు చేరుకోవాలని సూచనలు చేశారు.తెనాలి నుండి తిరునాళ్లకు వచ్చు వాహనాలు వడ్లమూడి అడ్డరోడ్డు గుండా వడ్లమూడి గ్రామంలో నుండి తిరునాళ్ళకు చేరుకోవాలని, తిరిగి వెళ్ళే వాహనాలు తెనాలి ప్రధాన రహదారిలో వెళ్ళాలని సూచనలు చేశారు. పొన్నూరు నుండి తిరునాళ్లకు వచ్చు వాహనాలు చేబ్రోలు నుండి వడ్లమూడి వెళ్లే మార్గం ద్వారా తిరుణాలకు చేరుకోవాలని, మరలా అదే మార్గంలో తిరిగి వెళ్ళాలని సూచనలు చేశారు. సందర్శకులు పోలీసువారి సూచనలను పాటించి, ఎటువంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా సహకరించాలని విజ్ఞప్తి చేసారు. ప్రెస్ మీట్‌లో ట్రైనీ ఐపిఎస్ దీక్ష , పొన్నూరు రూరల్ సి ఐ వై . కోటేశ్వరరావు , చేబ్రోలు ఎస్ ఐ దండ వెంకట కృష్ణ పాల్గొన్నారు.

ఫ్యాన్సీ షాపులో అగ్నిప్రమాదం

ప్రజాశక్తి - నకరికల్లు

మండల కేంద్రమైన నకరికల్లులోని అద్దంకి నార్కెట్ పల్లి రాష్ట్ర రహదారి పక్కన గల సర్వీస్ రోడ్‌లో ఉన్న జూలకంటి సతీష్ ఫ్యాన్సీ షాపులో సోమవారం తెల్లవారు జామున అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఎస్ఐ సురేష్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన సతీష్ కుమార్ ఫ్యాన్సీ షాప్ నడుపుతున్నాడు. ఆదివారం సాయంత్రం భార్యతో కలిసి సత్తెనపల్లిలోని బంధువులకు ఆరోగ్యం బాగా లేకపోవడంతో పరామర్శించడానికి వెళ్ళాడు. రాత్రివేళ షాపులో అతని కుమారుడు నిద్రిస్తుండగా ఒక్కసారిగా అగ్నిప్రమాదం చోటు చేసుకోవడంతో షాపులోని రెండు గదులలో ఉన్న వస్తువులు మొత్తం పూర్తిస్థాయిలో దగ్ధమయ్యాయి. బాధితునికి లక్షల రూపాయలు నష్టం వాటిల్లింది. వెంటనే పిడుగురాళ్ల అగ్నిమాపక సిబ్బంది శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంఘటన స్థలానికి చేరుకొని మంటలను అదుపులోకి తెచ్చారు. పోలీసులు కేసు దర్యాప్తు చేపట్టారు. బాధితులను సత్తెనపల్లి నియోజకవర్గ వైసిపి నాయకులుసమన్వయకర్త గజ్జల సుధీర్ భార్గవ రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

సాగర్ కుడి కాల్వలో ఒకరు గల్లంతు

ప్రజాశక్తి - దుర్గి

అడిగొప్పల సమీపంలోని సాగర్ కుడి కాలువలో ఆదివారం సాయంత్రం ప్రకాశం జిల్లా బల్లికురవ మండలం మనికేశ్వర్ గ్రామానికి చెందిన గుంటుపల్లి అయ్యప్ప గల్లంతైన సంఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సేకరించిన వివరాలు ప్రకారం అయ్యప్ప ఆదివారం అడిగోప్పల శ్రీ నిదానంపాటి అమ్మవారి దేవాలయాన్ని దర్శించుకుని ఓ కార్యక్రమంలో పాల్గొన్నారు. బంధువుల కలిసి సాయంత్రం తిరుగు ప్రయాణంలో కాలువ వద్ద మంచినీళ్లు తాగేందుకు దిగాడు. కాలుజారి కాల్వలో జారిపడటంతో గల్లంతయ్యాడు సోమవారం కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో ఎస్ఐ సుధీర్ కుమార్ కాల్వ వెంబటి సిబ్బందితో వెతుకులాట ప్రారంభించాడు.

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL JUNIOR CIVIL JUDGE: AT BHONGIR
O.S.No.115 OF 2020

Between:
Arige @ Nakkirtha Premalatha and another
... Plaintiffs
AND
Nakkirtha Sathaiah and others
...Defendants

To
5. Kalarikal Balachander, S/o. K. Rama Krishna, R/o. Flat No.001, Vasu Apartments, Kalyan Nagar, Dilsukhnagar, Hyderabad-500 060.
6. D.V. Phanindhar, S/o. D.S. Rama Krishna, R/o. H.No.6-1-43/1, Bonalavari Street, Bhadrachalam, Khammam District-507 111.
7. Maddu Kishore, S/o. Madhusu dhana Rao, R/o. Behind Devanam, Sathya Sai Street, Visannapeta, Krishna District 521 215.
8. Sirigiri Sankara Reddy, S/o. Sirigiri Chinnapa Reddy, R/o. H.No. 8-5-2, Muktheshwara Rao Street, Ramaswamypet, Tenali Post, Guntur District.
9. Padmanabhuni Ravi Kumar, S/o. P. Venkateshwara Rao, R/o. H.No. 8-2-66/1, Market Road, Bhadrachal am, Khammam District - 507 111.
10. V. Anuradha, W/o. D. Balagan gadhara Rao, R/o. Flat No.205, Pravalika Towers, Nizampet Road, Hydernagar, Kukatpally, Hyderabad - 500 072.
11. Gavara Ratna Sailaja, D/o. G. Nageshwara Rao, R/o. H.No.9-166/3, Jyothi Colony, Balaji Nagar, JJ Nagar Post, Secunderabad - 500 087.

NOTICE

That the above case is filed by the plaintiffs against the defendants for Partition and Separate Possession of their 2/5th share out of the suit schedule property and also to decla re the Registered Documents to the extent of the suit schedule property as null and void and not binding on them and said matter is posted on 06-03-2025 for your appearance. If you fail to appear on 06-03-2025 at 10.30AM before the above said Hon'ble Court either in person or through your advocate, the matter will be decided exparte as per law.

(BY ORDER OF THE HON'BLE COURT)
S. SREEKANTH
ADVOCATE: BHONGIR

IN THE COURT OF THE PRL. CIVIL JUDGE (JUNIOR DIVISION), TENALI
I.A. No. 840/2024 in O.S. No. 273/2023

Between :
Jonnala Srinivasa Reddy,
Chedepudi Lakshmi...Petitioners / Plaintiffs
and
Kusam Siva Reddy (died) & others
.... Respondents / Defendents

To,
R6 : Kusam Nagamma W/o late Siva Reddy, R/o 11-133, Yadavapalem Bazar, Vallabhapuram (V), Kollipara Mandalam.
R7 : Kusam Srinivasa Reddy, S/o late Siva Reddy, R/o 11-133, Yadavapalem Bazar, Vallabhapuram (V), Kollipara Mandalam.
R8 : Kusam Chandrasekhara Reddy, S/o late Siva Reddy, R/o 11-133, Yadavapalem Bazar, Vallabhapuram (V), Kollipara Mandalam.

పై నెంబరు దావాలో 1వ ప్రతివాది కూసం శివారెడ్డి చనిపోయిన కారణమున 1వ ప్రతివాది స్థానే ఆయన వారసులుగా R6 to R8 లయిన మిమ్ములను దావాలో చేర్చుటకు పై నెంబరున అమెండ్‌మెంట్ పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టువారు మీకు అనేక పర్యాయములు కోర్టు ద్వారా, పోస్టల్ ద్వారాన్నూ నోటీసులు పంపిననూ తీసుకొనక avoid చేసిన కారణమున పేపరు ప్రచురణ ద్వారా శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం మీ నోటీసుకై పై కోర్టులో వాయిదా ది. 10-3-2025వ తేదీకి వేసియున్నారు. సదరు తేదీ ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, ప్లీడరుగారి ద్వారా గానీ పై కోర్టులో హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలసినది. లేనిచో మీ పరోక్షమున పై పిటీషను తీర్మానించ బడునని తెలియజేయుటటమైనది.

వాయిదాతేది : 10-3-2025
తెనాలి.

పేట ప్రత్యూష,
అడ్వకేట్,
నాజర్‌పేట, తెనాలి.
సెల్ : **9550243253**

నోటీసు
మహారాజశ్రీ తెనాలి అడిషనల్ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.P. No. 42/2023

Between :
Shaik Bibi .... పిటీషనర్
ఎదిరి
Paruchuri Srinu and others .... రెస్పాండెంట్స్
To,
R19 : Shaik Asha, Masid Road, Thumuluru Village, Kollipara Mandal.
R22 : Shaik Mastan, Thumuluru Village, Kollipara Mandal.
R23 : Shaik Asha, D/o Sk.Mastan, Thumuluru Village, Kollipara Mandal.
R52 : K.Suresh, Munnangi Village, Kollipara Mandal.
R72 : P. Gantaiah @ Tractor Gantaiah, near Church, Davuluru Village, Kollipara Mandal.
R80 : Nakka kishore, C/o Gajula Gopi Krishna, Thumuluru Village, Kollipara Mandal.
R81 : Madira Manohara Babu, S/o Venkaiah, Thumuluru Village, Kollipara Mandal.

పై నెంబరు ఇన్‌సాల్వెంట్ పిటీషన్‌లో మీకు శ్రీ కోర్టు మరియు పోస్టు ద్వారాను నోటీసులు చేయించినను మీరు తీసుకోనందున ఈ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తం శ్రీ కోర్టువారు ఆర్డరు వేస్తూ మీ హాజరు కొరకు ది. 7-3-2025 తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదారోజు ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, న్యాయవాది ద్వారా గానీ శ్రీ కోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొన వలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : 7-3-2025

యం.వి.సాంబశివరావు,
దూళ్ళ గోపినాథ్
పిటీషనర్ తరపు అడ్వకేట్స్, తెనాలి.
సెల్ : **8886555369**

నోటీసు
మహారాజశ్రీ ప్రిన్సిపల్ సివిల్ జడ్జి (జూనియర్ డివిజన్) వారి కోర్టులో సత్తెనపల్లి
ఓ.యస్. నెం.575 /2022

బిట్వీన్
దారా ప్రాన్సిస్ ... వాది
మరియు
కూరగంటి దయబాబు ... ప్రతివాది
కూరగంటి దయబాబు, తండ్రి. శేషగిరిరావు,
నివాసం : డోర్ నెం. 2-17, ఎస్.సి. కాలనీ,
పట్నం మాలపల్లి, అమరావతి గ్రామం, మండలం,
పల్నాడుజిల్లా.

పై నెంబరు దావాలో ప్రతివాదైన మీకు పేపర్ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తంగా ది. 11-03-2025 వ తేదికి వాయిదా ఉన్నది. కావున వారు ఆరోజున అనగా ది.11-03-2025 వ తేది ఉదయం గం॥ 10.30 ని॥లకు పై కోర్టులో మీరు స్వయంగా గానీ, మీ తరుపు న్యాయవాది గారి ద్వారా గానీ శ్రీకోర్టువారి యెదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలసినది. లేనియెడల సదరు దావాను మీ పరోక్షమున తీర్మానించ గలరని యిందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీకోర్టువారి ఉత్తర్వులతో)
వాయిదా : ది.11-03-2025 ఇట్లు

కంబాల అనిల్ కుమార్
వాది తరుపు అడ్వకేట్
సత్తెనపల్లి **సత్తెనపల్లి**
ది.25-2-2025 సెల్ నెం. **9032942494**

డాక్టర్లతో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ అరుణ్‌బాబు

వైకల్య ధ్రువపత్రాల పరిశీలనపై కలెక్టర్ తనిఖీ

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

నరసారావుపేట మండలం లింగంగుంట్ల వద్ద గల ఏరియా ఆసుపత్రిని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. సదరన్ సర్టిఫికెట్ల పరిశీలనపై ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రంగారావును అడిగి తెలుసుకున్నారు. నరసరావుపేట, చిలకలూరిపేట, గురజాల, వినుకొండ, సత్తెనపల్లికి చెందినవారి ధ్రువపత్రాలను పరిశీలిస్తున్నట్లు సూపరింటెండెంట్ చెప్పారు. రోజుకు 100 మంది విజువల్ సర్టిఫికెట్లు, 70 మంది అంగవైకల్యం కలిగిన వారిని ప్రతి కేంద్రంలో పరిశీలిస్తామని తెలిపారు. పరిశీలించిన వాటిని ఎప్పటికప్పుడు అన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు.

ఏప్రిల్ చివరి వరకూ సాగునీరివ్వాలి

వారాబందీ అంటూ ఆక్షలు పెడితే పైర్లకు నష్టం : రైతుసంఘం

ప్రజాశక్తి-ముప్పాళ్ల

సాగర్ ఆయకట్టులో పైర్లకు ఇబ్బంది లేకుండా ఏప్రిల్ చివరి వరకు నీటిని విడుదల చేయాలని, వారాబందీ పేరుతో నిబంధనలు వద్దని రైతుసంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ, కౌలురైతు సంఘం మండల కార్యదర్శి టి.అమరలింగేశ్వరరావు డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన ముప్పాళ్లలో సోమవారం రైతులతో సమావేశం సందర్భంగా వారు మాట్లాడుతూ డిసెంబర్, జనవరిలోనే వారాబందీ ప్రకటన చేయకుండా ఇప్పుడు హడవుడిగా ప్రకటించడం వల్ల రైతులు ఆందోళనకు గురవుతున్నారని చెప్పారు. దాళ్వలో వరి, మొక్కజొన్న పంటలు వేసిన రైతులు తీవ్రంగా నష్టపోతారన్నారు. వారాబందీ అమలైతే కొంతమంది రైతులు పంటలు నష్టపోతారని, వీరికి నష్టపరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు.

వర్సిటీ హ్యాండ్‌బాల్ జట్టుకు 'కృష్ణవేణి' విద్యార్థిని

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

ఆచార్య నాగార్జున యూనివర్సిటీ హ్యాండ్‌బాల్ జట్టుకు తమ కళాశాల చెందిన కె.భాగ్యశ్రీ ఎంపికైనట్లు కృష్ణవేణి డిగ్రీ కాలేజీ ప్రిన్సిపల్ నాతాని వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. తెనాలిలోని జె.ఎం.జె కాలేజీలో ఇటీవల జరిగిన ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల మహిళా హ్యాండ్ బాల్ పోటీల్లో తమ కాలేజీకి చెందిన బీఎస్సీ చివరి సంవత్సరం విద్యార్థిని కె.భాగ్యశ్రీ యూనివర్సిటీ జట్టుకు ఎంపికైనట్లు తెలిపారు. చదువుతో పాటు క్రీడల్లోనూ తాము విద్యార్థినులను ప్రోత్సహిస్తున్నామని, వారికి మెరుగైన శిక్షణిస్తున్నామని అన్నారు. వచ్చేనెల 2వ తేదీ నుండి నుండి చెన్నైలోని పెరియార్ యూనివర్సిటీలో జరిగే సౌత్ ఇండియా ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్లో కూడా వర్సిటీ జట్టుతోపాటు జట్టులోని తమ విద్యార్థిని అత్యుత్తమ ప్రతిభ చూపాలని పీడీ ఈదర ఆదిబాబు, వైస్ ప్రిన్సిపాల్ ఎంఆర్‌కె సతీష్‌బాబు ఆకాంక్షించారు.

కోటప్పకొండ తిరునాళ్లకు ఏర్పాట్లు సిద్ధం

- దర్శనానికి ఆరు క్యూలైన్లు
- 2500 మంది పోలీసులు, డ్రోన్, సిసి కెమెరాలతో నిఘా
- ట్రాఫిక్ అంక్షలపై సూచనలు జారీ చేసిన పోలీసులు

వివరాలు చెబుతున్న డీఎస్పీ కె.నాగేశ్వరరావు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహాశివరాత్రి సందర్భంగా ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండలో ఈనెల 26న రాష్ట్ర పండుగ హోదాలో జరిగే తిరునాళ్లకు విస్తృత ఏర్పాట్లు జరుగుతున్నాయి. సోమవారం ఏకాదశి కావడంతో తిరునాళ్ల ప్రారంభమై, కొండకు సందర్శకుల రాక ప్రారంభమైంది. మూడ్రోజులపాటు కొండకు సందర్శకుల తాకిడి అధికంగానే ఉంటుంది. తిరునాళ్లకు లక్షలాదిగా తరలివచ్చే వారికోసం ఇబ్బందుల్లేకుండా చూడాలని మంత్రులు, ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారుల ఆదేశాలు ఇవ్వడంతోపాటు క్షేత్రస్థాయిలో పనులను పరిశీలించారు. ఇందులో భాగంగా సోమవారం డీఎస్పీ కె.నాగేశ్వరరావు తన కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. తిరునాళ్లకు తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి కూడా లక్షలాది వస్తుంటారని, ఈ ఏడాది దాదాపు 20 లక్షల మందికి పైగా వస్తారనేది అంచనా అని చెప్పారు.

దర్శనానికి ఆరు క్యూ లైన్లు

కొండపై 6 క్యూలైన్ల ద్వారా దర్శనానికి ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక దర్శనం, శీఘ్ర దర్శనం, విఐపి దర్శనంతో ఉచిత దర్శనానికి ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఎండ తీవ్రత దష్ట్యా, కొండపైన, కింద, ఆలయ ప్రాంగణంతో పాటు పార్కింగ్ ప్రాంతంలో షామియానాలు, చలువ పందిళ్లు సిద్ధం చేశారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ప్రసాదాలైన లడ్డూలు 3 లక్షలు, లక్షకుపైగా అరిసెలు సిద్ధంగా ఉంచారు. క్యూలైన్లలోని వారికి అందించడానికి మజ్జిగ, తాగునీరు, బిస్కెట్లు, పాలు అందుబాటులో ఉంచారు.

పటిష్టంగా నిఘా

తిరునాళ్ల బందోబస్తుకు 2500 మందికి పైగా పోలీసు సిబ్బందిని నియమించారు. తిరునాళ్ల జరిగే ప్రాంతంలో నిత్యం 15 డ్రోన్ కెమెరాలు 300 సిసి కెమెరాలతో, 50 మంది క్రైమ్ పార్టీ పోలీసులతో నిఘా ఉంచారు. ఆర్ అండ్ బి, ఎలక్ట్రికల్ విభాగం ఆధ్వర్యంలో ఫ్లడ్‌లైట్లు ఏర్పాటు చేశారు. తాగునీరు, తాత్కాలిక మరుగుదొడ్లను ఆర్‌డబ్ల్యూఎస్ విభాగం పర్యవేక్షిస్తోంది. స్నానాలు ఆచరించేందుకు వీలుగా చిలకలూరిపేట మేజర్ కెనాల్‌లో 5 అడుగుల నీటి ప్రవాహం ఉండేలా చర్యలు తీసుకుంటున్నారు. నరసరావుపేట, చిలకలూరిపేట ప్రాంతాల నుంచి వచ్చే వారి కోసం రెండు తాత్కాలిక బస్టాండ్లను ఏపీఎస్ ఆర్టీసీ సిద్ధం చేస్తుంది. కొండ దిగున నుంచి ఆలయ ప్రాంగణానికి సందర్శకులను తరలించేందుకు తిరుమల నుంచి ప్రత్యేక బస్సులను తెస్తున్నారు.

ట్రాఫిక్ ఆంక్షలు ఇలా..

తిరునాళ్ల నేపథ్యంలో 26న అమలు చేసే అంక్షలను పల్నాడు జిల్లా ఎస్పీ కె.శ్రీనివాసరావు ప్రకటించారు. నరసరావుపేట, చిలకలూరిపేట, సంతమాగులూరు వైపు నుండి కోటప్పకొండకు వచ్చే మార్గాల గురించి పార్కింగ్ స్థలాల గురించి క్రింద తెలిపిన సూచనలను పాటించాలని తెలిపారు.

నరసరావుపేట వైపు నుండి సొంత వాహనాలపై వచ్చేవారు ఉప్పలపాడు, పెట్లూరివారిపాలెం గ్రామం ఘాట్ రోడ్డు పక్కన పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలను నిలపాలి. అనంతరం ప్రభుత్వం ఏర్పాటు చేసిన బస్సుల్లో కొండపైకి చేరుకోవాలి. తిరుగు ప్రయాణంలో పార్కింగ్ వెనుక వైపు ఏర్పాటు చేసిన మట్టి రోడ్డు ద్వారా కొండకావూరు, పమిడిమర్రు మీదుగా పమిడిమర్రు రోడ్డును చేరి జేఎన్టీయూ కాలేజీ మీదుగా నరసరావుపేట, వినుకొండ హైవేకు వెళ్లాలి.

నరసరావుపేట నుండి కోటప్పకొండకు వచ్చే ప్రభలు మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరి ఎల్లమంద, గురువాయపాలెం గ్రామాల మీదుగా సాయంత్రం 4 గంటలకు ప్రభల నిధి వద్దకు చేరుకోవాలి. ఆ తర్వాత వచ్చే వాటిని అనుమతించరు.

సంతమాగులూరు, అద్దంకి మండలాల నుండి వచ్చేవారు మిన్నెకల్లు నుండి లక్ష్మీపురం, వద్ద వాహనాలు పార్కింగ్ చేసుకొని పెట్లూరివారిపాలెం మీదగా ఘాట్ రోడ్డు పక్కన పార్కింగ్‌లోవాహనాలను నిలపాలి. మిన్నేకల్లు నుండి కోటప్పకొండ వైపు వాహనాలు అనుమతించబడవు. సంతమాగులూరు, అద్దంకి మండలం నుండి వచ్చే ప్రభలు మిన్నెకల్లు తంగేడుమల్లి, గురిజేపల్లి, యుటి గ్రామాల మీదుగా ప్రభల నిధికి చేరుకోవాలి. మినెకల్లు నుండి కోటప్పకొండ వైపు అనుమతించరు.

చిలకలూరిపేట వైపు నుండి వచ్చే వారు పురుషోత్తపట్నం, యడవల్లి, యుటి సెంటర్ నుండి క్వారీ (క్రషర్) మార్గం గుండా వచ్చి పార్కింగ్‌లో వాహనాలను నిలపాలి. తిరుగు ప్రయాణంలో క్రషర్ రోడ్డు మీదుగా యుటి జంక్షన్‌ను చేరి యక్కలవారిపాలెం, కమ్మవారిపాలెం మీదుగా చెరువు రోడ్డు చేరి చిలకలూరిపేట వెళ్లాలి. చిలకలూరిపేట నుండి వచ్చే ప్రభలు పురుషోత్తపట్నం, యడవల్లి మీదుగా యుటి జంక్షన్ చేరి నిధి దారి గుండా ప్రభల స్టాండుకు చేరాలి. చిలకలూరిపేట నుండి వచ్చే ట్రాక్టర్లు పురుషోత్తపట్నం, యడవల్లి, అట్టల ఫ్యాక్టరీ రోడ్ నుండి కట్టుబడివారిపాలెం మీదుగా ప్రభల స్టాండ్‌కు చేరాలి.

ఘాట్ రోడ్డులో నడిచి వెళ్లే వారికి ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటల వరకు అనుమతి ఉండదు. ఈ సమయంలో మెట్ల దారిలోనే నడిచి వెళ్లాలి. ఎంఎం రెడ్డి కాలేజీ ఎదురుగా గల పోలీసు చెక్‌పోస్టు నుండి కోటప్పకొండ వైపు వాహనాలకు అనుమతి లేదు.

యలమంద, గురువాయపాలెం వైపు నుండి వచ్చేవారు స్నానాల ఘాట్ వద్ద ఏర్పాటు చేసిన ఇనుప బ్రిడ్జ్‌ను చేరి, యాదవ సత్రానికి వెనుక గల పార్కింగ్ ప్రదేశంలో వాహనాలను నిలపాలి.

రెడ్ల సత్రం, యాదవ సత్రాల వైపు నుండి నరసరావుపేటకి వెళ్లే వాహనాలు చిలకలూరిపేట మేజర్ కెనాల్ మీద ఏర్పాటు చేసిన రూట్‌లో మాత్రమే వెళ్లి ఎంఎం రెడ్డి కాలేజి వద్ద నరసరావుపేట బైపాస్‌కు వెళ్లాలి. గురవాయపాలెం, యల్లమంద మీదుగా నరసరావుపేట వైపు వాహనాలను అనుతించరు.

పెరిగిన జనాభా.. పని భారం రెట్టింపు

పెరిగిన జనాభా, సేకరించే వ్యర్థాలు భారీగా పెరిగినా పారిశుధ్య కార్మికుల సంఖ్య మాత్రం పెరగకపోవడంతో ఉన్నవారిపైనే తీవ్రమైన పనిభారం పెరిగింది. టన్నుల కొద్ది వ్యర్థాలను పరిమిత సంఖ్యలో కార్మికులే సేకరించి, తరలించాల్సి వస్తోంది. దీనికితోడు ఉన్నకార్మికుల్లో కొందర్ని అధికారులు, ప్రజాప్రతినిధులు తమ ఇళ్లల్లో పనులు చేయించుకోవడంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో పూర్తిస్థాయి పారిశుధ్య పనులు జరగక ఎక్కడి చెత్త అక్కడ పేరుకుపోవడం, కాల్వలను శుభ్రం చేయకపోవడం తదితరాల వల్ల జనం దుర్గంధం మధ్యనే జీవించాల్సి వస్తోంది.

- సరిగా నడవని పుష్‌కాట్‌లతో వ్యర్థాల తరలింపులో అవస్థలు
- రెండేళ్లుగా అందని రక్షణ పరికరాలు
- పట్టణ పారిశుధ్యం కోసం ముక్కలవుతున్న కార్మికుల రెక్కలు

ప్రజాశక్తి-చిలకలూరిపేట

పట్టణ జనాభా పదేళ్ల కిందట 85 వేల నుండి లక్షా 40 వేలకు పెరిగింది. గణపవరం, పసుపమర్రు, మానుకొండువారిపాలెం గ్రామాలను కూడా పట్టణంలో విలీనం చేయడంతో వార్డులు 38కు పెరిగాయి. 10 కిలోలమీటర్ల పట్టణ విస్తీరణం 20 కిలోమీటర్లకు పెరిగింది. 15-20 టన్నుల వచ్చే చెత్త 50 టన్నులకు పెరిగింది. అయినా 20 ఏళ్ల కిందట ఉన్నంతమంది కార్మికులే ఇప్పటికీ పని చేస్తున్నారు. వార్డుకు కనీసం మూడు వీధులుండగా 300 ఇళ్ల వరకూ ఉంటాయి. ఒక్కో వీధిలో కాల్వలను శుభ్రం చేయడానికి ఇద్దరు, వ్యర్థాలను ఎత్తడానికి ఇద్దరు, ఊడ్చడానికి ఇద్దరు చొప్పున ఆరుగురు, వార్డులోని మూడు వీధులకు కలిపి 18 మంది అవసరం అవుతారు. అయితే ఇప్పుడు ముగ్గురు నలుగురుకు మించి కేటాయించడం లేదు. పట్టణంలో 700 మంది పారిశుధ్య కార్మికులు అవసరమవుతారనేది అంచనా కాగా ప్రస్తుతం 305 మంది ఉన్నారు. వీరిలో 38 మందే శాశ్వత కార్మికులు. మొత్తం కార్మికుల్లో 40-50 మందిని ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధుల ఇళ్లల్లో పనులకు వినియోగిస్తుండడంతో వారి పనికూడా మిగతా కార్మికులే చేయాల్సి వస్తోంది. ఒక్కోక్కరు దాదాపు రెట్టింపు పని చేస్తున్నారు. పైగా రెండేళ్ల నుండి కార్మికులకు రక్షణ పరికరాలైన మాస్కులు, గ్లౌజులు, కొబ్బరినూనె, చెప్పులు, యూనిఫాం వంటివి ఇవ్వడం లేదు. దీనికితోడు పుష్‌కాట్‌లు కూడా పాడవడంతో వాటితో వ్యర్థాల తరలింపు కష్టంగా ఉందని, కొత్తవాటిని ఇవ్వాలని కార్మికులు కోరుతున్నారు. బోలెడు చాకిరీ చేస్తున్న తమకు రూ.21 వేలు జీతం ఇస్తున్నారని, కటింగ్‌లు పోను చేతికి రూ.18400 మాత్రమే వస్తోందని, సెలవులు పెడితే ఒకరోజు జీతం కట్ వులుందని కార్మికులు వాపోతున్నారు. తమకు సెలవులు అమలు చేయాలని, పర్మినెంట్ కార్మికులతోపాటు తమకూ జీతాలివ్వాలని కోరుతున్నారు.

ఓటమి భయంతోనే తప్పుడు ప్రచారాలు

సొంత ప్రయోజనాల కోసం పాకులాడే వారికే కాళ్లు పట్టుకునే అవసరం

ఎన్నికల ప్రచారంలో ఐద్వా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. రమాదేవి

ఆధారాలుంటే నిరూపించాలని సవాల్

పిడిఎఫ్ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావును గెలిపించాలని ప్రజాసంఘాల విస్తృత ప్రచారం

తెనాలిలో మాట్లాడుతున్న డి రమాదేవి

మంగళగిరిలో

నిడమర్రులో

తాడేపల్లి రూరల్ మండలంలో

పెదనందిపాడులో

తాడికొండలో

తుళ్లూరులో

ప్రజాశక్తి - తెనాలి

ఓటమి భయంతోనే పాలక పక్షం పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థిపై అసత్య ప్రచారం, ఆరోపణలు చేస్తున్నారని, దమ్ముంటే ఆధారాలతో నిరూపించాలని ఐద్వా రాష్ట్ర కార్యదర్శి డి రమాదేవి సవాల్ విసిరారు. 27న జరగనున్న కృష్ణ గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గం ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయ, ఉద్యోగ, నిరుద్యోగ, కార్మిక, ఎన్జీవో సంఘాలు బలపరిచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం తెనాలిలో ఆమె ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రమాదేవి మాట్లాడుతూ ఎమ్మెల్సీగా లక్ష్మణరావు విజయం నిరుద్యోగులు, ఉద్యోగులు, పట్టభద్రులు, కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ సిబ్బంది విజయంగా చెప్పారు. ఆయా వర్గాల సమస్యలపై శాసనమండలిలో లక్ష్మణరావు అలుపెరుగని పోరాటం చేశారన్నారు. శాసనమండలి రికార్డులను పరిశీలిస్తే లక్ష్మణరావు పోరాట పటిమ అర్థమవుతుందన్నారు. అలాంటి వ్యక్తిపై మరొకరి కాళ్లు పట్టుకున్నారంటూ అసత్య ప్రచారం చేయడం దుర్మార్గమన్నారు. పూర్తిస్థాయి ఆధారాలుంటే ఇప్పటికైనా నిరూపించాలని కోరారు. సొంత ప్రయోజనాల కోసం పాకులాడే వారికే మరొకరి కాళ్లు పట్టుకోవాల్సిన ఆవశ్యకత ఉంటుందన్నారు. ఇలాంటి అసత్య ప్రచారాలను ఆపకుంటే చట్టాన్ని ఆశ్రయిస్తామన్నారు. నామినేషన్ సమయంలో గెలుస్తామని ధీమా వ్యక్తం చేసిన పాలకపక్షం అభ్యర్థి ఆ ధైర్యం కోల్పోవడంతోనే అసత్య ఆరోపణలు చేయిస్తున్నారని విమర్శించారు. కేవలం అసెంబ్లీ ఎన్నికలలో తెనాలి సీటు దక్కలేదన్న కారణంగా ఎమ్మెల్సీ స్థానంలో పోటీ చేసేందుకు ఆ పార్టీ అవకాశం కల్పించిందని, అలాంటి వ్యక్తులను గెలిపిస్తే సమస్యలపై పోరాడే సత్తా ఉండదని ఓటర్లు గమనించాలన్నారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికలలో మంచి ప్రభుత్వం కోసం ప్రజలు ఓటు వేశారని, అయితే వారి ఆశలను ఆవిరి చేసే ప్రభుత్వంగా ప్రస్తుత ప్రభుత్వం ఉందన్నారు. అందుకు తాజా ఉదాహరణ గ్రూప్ 2 పరీక్షకు హాజరయ్యే 92 వేలమంది అభ్యర్థులు సాంకేతిక సమస్యలపై రోడ్డెక్కినా ప్రభుత్వం పట్టించుకోలేదన్నారు. విజ్ఞులైన పట్టభద్రులు వివేకంతో ఆలోచించి మొదటి ప్రాధాన్యత ఓటును లక్ష్మణరావుకు వేసి గెలిపించాలని ఆమె కోరారు. ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములక శివ సాంబిరెడ్డి మాట్లాడుతూ లక్ష్మణరావుకు ఏపీ రైతు సంఘం పూర్తి మద్దతు ప్రకటించిందన్నారు. దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ లో జరిగిన అగ్నిప్రమాదంలో రూ 100 కోట్ల విలువైన పసుపు నష్టంలో రైతాంగానికి లక్ష్మణరావు అండగా నిలిచారని, రైతుల ఇబ్బందులను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంలో చొరవ చూపారన్నారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎన్.భావన్నారాయణ, షేక్ హుస్సేన్ వలి, న్యాయవాది స్టాలిన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి : కేఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం మంగళగిరి పట్టణంలోని 24 వ వార్డులో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి ఓట్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు పి బాలకృష్ణ, ఎం చలపతిరావు, వై కమలాకర్, ఐజాక్, ఎస్ కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్ : ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావుకి పట్టబద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరుతూ వివిధ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో కురగల్లు, నిడమర్రులలో ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ఏం. రాజముని, గైరుబోయిన నాగేశ్వరరావు, దాసరి గణేష్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తుళ్లూరు : ప్రజల పక్షాన పోరాడడం వల్లనే కెఎస్ లక్ష్మణరావుకు ఆదరణ లభిస్తోందని సిఐటియు రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం భాగ్యరాజు అన్నారు. ప్రజాసంఘాలు బలపరిచిన పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కెఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ సిఐటియు రాజధాని డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో రాజధాని పరిధిలోని దొండపాడు గ్రామంలో ప్రచారం జరిగింది.

ప్రజాశక్తి- తాడేపల్లి : ఎమ్మెల్సీ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ సోమవారం ప్రజాసంఘాల నాయకులు ఉండవల్లిలో పిడబ్ల్యుడి వర్క్ షాప్ ఉద్యోగులను కలిసి ఓట్ల అభ్యర్థించారు. కరపత్రాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వల్లభాపురం వెంకటేశ్వరరావు, ఆర్ వి రాఘవయ్య, టి భక్తి రెడ్డి, సంకురు ఇమాన్యుల్ రాజు తదితరులు పాల్గొన్నారు. తాడేపల్లి క్రిస్టియన్ పేటలో ఎమ్మెల్సీ లక్ష్మణరావు కు ఓట్లు వేసి గెలిపించాలని ప్రజా సంఘాల నాయకులు బూరుగ వెంకటేశ్వర్లు, వై బర్నబాస్, ఐ ఎస్సాక్ ఇంటింటికి తిరిగి ఓట్లు అభ్యర్థించారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

పట్టభద్రుల నియోజకవర్గం పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి కేఎస్ లక్ష్మణరావు విజయాన్ని కాంక్షిస్తూ, ఎం టి ఎం సీ పరిధిలోని వడ్డేశ్వరం, ప్రాతూరులో సిఐటియు నాయకులు కరపత్రాలు పంపిణీ చేస్తూ, సోమవారం విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు తాడేపల్లి పట్టణ కార్యదర్శి వేముల దుర్గారావు మాట్లాడుతూ 40 రోజులకు పైబడి అంగనవాడి సమస్యలపై అంగనవాడి కార్యకర్తలు చేసిన సమ్మె కు సంపూర్ణ మద్దతు తెలియజేయడమే కాక, శాసనమండలిలో అంగనవాడీల సమస్య పరిష్కారం చేయాలని, పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు విశేషంగా కృషి చేశారని అన్నారు. లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని పట్టబద్దుల ఓటర్లను ఆయన అభ్యర్థించారు. కార్యక్రమంలో సిఐటియు తాడేపల్లి పట్టణ నాయకులు బూరుగ వెంకటేశ్వరరావు, దొంతి రెడ్డి విజయభాస్కర రెడ్డి, సిఐటియు నాయకులు పాల్గొన్నారు. చిర్రావూరు ప్రచారంలో సిఐటియు తాడేపల్లి మండల నాయకులు దొంతి రెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గత 18 సంవత్సరాలుగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, ఔట్సోర్సింగ్ కార్మికులు, అంగన్వాడీ, మున్సిపల్ కార్మికుల సమస్యల పైనే కాక, రైతాంగం ఎదుర్కొంటున్న అనేక సమస్యల పైన, శాసనమండలిలో ప్రజా గొంతుకై అలుపెరగని పోరాటం చేస్తున్న కేఎస్ లక్ష్మణరావు గెలిపించుకోవాలని అన్నారు. కార్యక్రమంలో కౌలు రైతు సంఘం తాడేపల్లి మండల కార్యదర్శి పల్లె కష్ణ, వ్యవసాయ కార్మిక సంఘం తాడేపల్లి మండల అధ్యక్షులు పరిమిశెట్టి శివ నాగేశ్వరరావు, సిఐటియు తాడేపల్లి పట్టణ నాయకులు బి దశరధరరెడ్డి, కౌలు రైతు సంఘం నాయకులు మేడూరి పాములు, పల్లపాటి సుబ్బారావు, ఆరుమళ్ళ నాగిరెడ్డి, శివయ్య పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదనందిపాడు: పిడిఎఫ్ అభ్యర్థి కె ఎస్ లక్ష్మణరావు ను గెలిపించాలని ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొమ్మూరులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు దొప్పలపూడి రమేష్, కొత్త వెంకటశివరావు,దేవరకొండ శ్రీనివాసరావు, బి ప్రసాద్ , బి శ్రీనివాస్ రెడ్డి, కే కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - పెదకాకాని : సమస్య ఏదైన ప్రజల పక్షాన అనునిత్యం పోరాటాలు నిర్వహించే లక్ష్మణరావును ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి నన్నపనేని శివాజి కోరారు. విద్యవంతులు ప్రలోభాలకు లొంగకుండా ప్రజల సమస్యలపై చట్టసభల్లో పోరాడి వారి హక్కులు కాపాడే నాయకుడు లక్ష్మణరావుని గెలిపించుకోవలసిన బాధ్యత అందరిపై ఉందని గుర్తు చేశారు.

ప్రజాశక్తి- దుగ్గిరాల: పెనుమూలి గ్రామంలో కేఎస్ లక్ష్మణరావుని గెలిపించాలని కోరుతూ ప్రజాసంఘాల నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు జెట్టి బాలరాజు, న్యాయవాది వై. స్టాలిన్ రైతు సంఘం మండల కార్యదర్శి. వైప్రేమేశ్వరావు అద్దంకి పాములు కౌలు రైతు సంఘం మండల అధ్యక్షులు బి అమ్మిరెడ్డి వై ప్రచారం నిర్వహించారు.

ప్రజాశక్తి - తాడికొండ: కె ఎస్ లక్ష్మణరావు అఖండ మెజారిటీతో గెలిపించాలని మండలంలోని లాం, తాతిరెడ్డి పాలెం గ్రామాలలో కరపత్రాలను రైతు సంఘం నాయకులు ఇమ్మడి రామారావు, జొన్న కోటిరెడ్డి,చింతల భాస్కరరావు,సుభాని ప్రచారం నిర్వహించారు.

తాడేపల్లిలో

ఎమ్మెల్సీ ఎన్నికల కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ

ప్రజాశక్తి-గుంటూరు

ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓట్లు ఏకాగ్రతతో, ఖచ్చితత్వంతో, వేగంగా లెక్కింపు చేసేలా రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మీ కౌంటింగ్ విధులు కేటాయించిన ఉద్యోగులు, పర్యవేక్షణ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మీ, జేసీ ఏ.భార్గవ్‌తేజ, తెనాలి సబ్ కలెక్టర్ సంజనాసింహా, నూజివీడు సబ్ కలెక్టర్ స్మరణ్‌రాజుతో కలసి ఓట్లు లెక్కింపు సిబ్బంది, టేబుల్ సూపర్వైజర్లు, రో ఇన్చార్జ్‌లు, పర్యవేక్షణ అధికారులకు శిక్షణ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల్లో అభ్యర్థి విజయం సాధించాలంటే పోలైన ఓట్లలో 50 శాతం కంటే ఒక్క ఓటు అధికంగా రావాల్సి ఉందన్నారు. దీని కోసం మొదటి ప్రాధాన్యత ఓట్లు లెక్కింపు సమయానికి నిర్దేశిత ఆధిక్యం రాకపోతే, పోటీలో ఉన్న అతి తక్కువ మెజార్టీ వచ్చిన అభ్యర్ధుల ఓట్లలో తదుపరి ప్రాధాన్యత ఓట్లను ఇతర అభ్యర్ధులకు కేటాయిస్తూ కౌంటింగ్ ప్రక్రియ నిర్వహించాల్సి ఉంటుందన్నారు. 483 పోలింగ్ బూత్‌లలో ఎన్నికలు నిర్వహిస్తున్నందున ఓట్లు లెక్కింపునకు 28 టేబుల్స్ ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. ప్రతి టేబుల్‌కు కౌంటింగ్ సిబ్బందితో పాటు, టేబుల్ సూపర్వైజర్, రో ఇన్చార్జి, షిఫ్ట్ ఇన్చార్జిని నియమించటం జరిగిందన్నరు. ఓట్లు లెక్కింపుకు మూడు షిఫ్టులలో ఉద్యోగులను నియమించామన్నారు. కార్యక్రమంలో గుంటూరు , పల్నాడు, బాపట్ల , ఎన్టీఆర్ జిల్లాల డిఆర్‌ఓలు ఎన్.ఎస్.కే ఖాజావలి, మురళి , గంగాధరగౌడ్, చంద్రశేఖర్, ఏలూరు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ ముక్కంటి తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలి

నగర కమిషనర్ పులి శ్రీనివాసులు

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో ఫిబ్రవరి 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. సోమవారం కమిషనర్ ఛాంబర్‌లో ఎమ్మెల్సీ ఎన్నికల ఏర్పాట్లపై నోడల్ అధికారులతో సమీక్షించారు. పోలింగ్ స్టేషన్లలో పారిశుధ్య పనులు, అవసరమైన బారికేడింగ్, త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. ఎన్నికల సిబ్బంది 26న సాయంత్రానికి వస్తారని, వారు రాత్రి ఉండటానికి అవసరమైన అల్పాహారం, భోజనం, తాగునీరు వంటివి ఏర్పాటు చేయాలన్నారు. నోడల్ అధికారులు ప్రజారోగ్యం, ఇంజినీరింగ్ అధికారులతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. అంతేకాక ఎన్నికల నిర్వహణలో వీడియోగ్రాఫర్లు ప్రతి పోలింగ స్టేషన్లో ఉండేలా చూడాలని, వెబ్ కాస్టింగ్ వంటివి తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. అలాగే ఎన్నికలు జరిగే సమయంలో బిఎల్‌ఓలు అందుబాటులో ఉండాలని నోడల్ అధికారులను ఆదేశించారు. సమావేశంలో ఎలక్షన్ సెల్ సూపరింటేడెంట్ పద్మనాభరావు, నోడల్ అధికారులు పాల్గొన్నారు.

బుడమేరు నిధులు రూ.3.69 కోట్లు జిఎంసికి జమ

ప్రజాశక్తి-గుంటూరు

బుడమేరు ముంపు సందర్భంగా వరద ప్రభావిత ప్రాంతాల్లో సహాయార్థం ప్రజలకు ఆహారం, త్రాగునీరు అందించటానికి రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు గుంటూరు నగరపాలక సంస్థ ఖర్చు చేసిన రూ.9.23 కోట్లలో రూ.3,69,18,842లు జిఎంసి ఖాతాకు జమ అయినట్లు నగర కమిసనర్ పులి శ్రీనివాసులు ఒకప్రకటనలో తెలిపారు. ఈ నిధులు గత డిసెంబర్ 20వ తేదీనే జిఎంసి ఖాతాలో జమ అయ్యాయన్నారు. మిగిలిన రూ.5,53,78,263లు కూడా త్వరలో ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ద్వారా విడుదల కానున్నట్లు కమిషనర్ తెలిపారు.

సందర్శకులకు ఇబ్బందులు లేకుండా చర్యలు

అమరేశ్వర స్వామిని దర్శించుకున్న కలెక్టర్

ప్రజాశక్తి - అమరావతి
ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ బాల చాముండిక సమేత శ్రీ అమరేశ్వర స్వామి ఆలయాన్ని పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు, ఎస్పీ శ్రీనివాసరావు సోమవారం సందర్శించి, స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఈవో సునీల్ కుమార్ వారికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శివరాత్రి సందర్భంగా భక్తుల కోసం ఏర్పాట్లను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యమూ కలగకుండా ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. క్యూ లైన్‌లో తొక్కిసలాట లేకుండా చూడాలన్నారు. నదిలోకి ఎవరూ వెళ్లకుండా చూడాలని హెచ్చరించారు. 240 మంది పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శివరాత్రి నేపథ్యంలో అమరలింగేశ్వరుని దర్శించుకునేందుకు వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. క్యూ లైన్ లలో మంచి నీరు, మజ్జిగ ఏర్పాటు చేయాలని, నీడ కోసం చలువ పందిళ్లు, టెంట్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సత్తెనపల్లి ఆర్డీవో రమణా కాంత్ రెడ్డి, గురజాల ఆర్డీవో మురళీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్, ఎస్పీ

పథకాలను పారదర్శకంగా అమలు చేయాలి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా
ప్రభుత్వ కార్యక్రమాలలో డీఆర్‌డీఏ సిబ్బంది తప్పనిసరిగా భాగస్వామ్యం కావాలని ప్రాజెక్ట్ డైరెక్టర్ కె.హీరాలాల్ అన్నారు. మండల కేంద్రం రొంపిచర్ల మండల సమాఖ్య కార్యాలయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న పథక అధికారి హీరాలాల్ మాట్లాడుతూ ప్రాజెక్ట్ ఇచ్చిన లక్ష్యాలను పూర్తి చేయాలని సూచించారు. శాఖ పరంగా చేపట్టే అన్ని పథకాలనూ పారదర్శకంగా అమలు చేయాలని ఆదేశించారు. సిఐఎఫ్, విఆర్‌ఎఫ్, ఉన్నతి, స్త్రీనిధి, బ్యాంక్ లింకేజ్ పథకాలపై అవగాహన కలిగించి, నూరు శాతం రికవరీ చేయాలని చెప్పారు. కార్యక్రమంలో మండల ఏపీఎం తానికొండ సోమశేఖర్, సిసిలు సత్యనారాయణరాజు, పార్వతి, ఆదిలక్ష్మి, అకౌంటెంట్ రాధిక, సిబ్బంది పాల్గొన్నారు.

'టిడ్కో గృహాలు అందించేదెప్పుడు?'

ప్రజాశక్తి- మాచర్ల

టిడ్కో ఇళ్లు, ఇంటి స్థలాలు లబ్ధిదారులకు అందించేదెప్పుడని.. పేద, మధ్య తరగతి వారికి సొంతింటి కల కలగానే మిగిలిపోయే పరిస్థితి దాపురించిందని రజక వత్తిదారుల సంఘం మాచర్ల డివిజన్ కార్యదర్శి బొడ్డుపల్లి ఈశ్వరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ.. పదేళ్లుగా పేద, మధ్య తరగతి ప్రజలు టిడ్కో ఇళ్ల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. మాచర్ల పట్టణంలో ఆర్టీసీ గ్యారేజీ, గొర్రెల మండి ప్రాంతాల్లో ఉన్న టిడ్కో ఇళ్లు, ఇతర నివేశన గృహాలు, నివేశన స్థలాలు, మౌలిక వసతులతో ఎప్పుడు పూర్తిగా అందిస్తారో ప్రజలకు తెలియజేయాలని డిమాండ్ చేశారు. అర్హులైన వారికి వెంటనే టిడ్కో ఇళ్ళు అందించాలని సంఘం తరపున డిమాండ్ చేశారు.

మొక్కలతో పర్యావరణ పరిరక్షణ

ప్రజాశక్తి- మాచర్ల రూరల్
ప్రతి ఒక్కరూ ఇంటికొక్క మొక్కను నాటి పర్యావరణాన్ని కాపాడాలని స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ మెట్టు గోవిందరెడ్డి అన్నారు. స్వామి వివేకానంద చారిటబుల్ ట్రస్ట్ మాచర్ల వారి ఆధ్వర్యంలో సోమవారం మాచర్ల మండలం కంభంపాడు గ్రామంలోని బుగ్గ మల్లేశ్వర స్వామి దేవస్థానం ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మెట్టు గోవిందరెడ్డి మాట్లాడుతూ దేవాలయం పరిసరాలలో మొక్కలను పెంచితే అక్కడ జరిగే ఉత్సవాల సమయంలో హాజరైన ప్రజలకు స్వచ్ఛమైన గాలి అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో స్వామి ట్రస్ట్ సభ్యులు శ్రీనివాస్, జి.ప్రసాద్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

'గృహ లబ్ధిదారులు మధ్యవర్తులను నమ్మొద్దు'

ప్రజాశక్తి- మాచర్ల రూరల్
మాచర్ల పట్టణం, రూరల్ పరిధి గ్రామాలలో ప్రభుత్వం నుంచి పక్కా గృహాలు మంజూరైన లబ్ధిదారులు, గృహాలు కట్టుకోవడానికి నూతనంగా దరఖాస్తు చేసుకునే వారు మధ్యవర్తులను నమ్మి మోసపోవద్దని హౌసింగ్ ఏఈ మరియదాసు సూచించారు. ఖాళీ స్థలం ఉండి గృహాలు కట్టుకునేవారు కార్యాలయంలో సంప్రదించాలని కోరారు.

విద్యార్థుల నృత్య ప్రదర్శన

లక్ష్యంతో ఉన్నత స్థానాలకు..

ప్రజాశక్తి - వినుకొండ
పట్టణంలోని సిద్ధార్థ నగర్‌లో ఉన్న గీతమ్స్ హైస్కూల్ ప్రాంగణంలో ఫేర్‌వెల్ డే వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ చీఫ్ విప్, శాసనసభ్యులు, జీవీ ఆంజనేయులు, మాజీ శాసనసభ్యులు మక్కెన మల్లికార్జునరావు హాజరయ్యారు. ముందుగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. అనంతరం 2023-24 సంవత్సరంలో 10వ తరగతి లో మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించిన.. నలుగురు మెడికల్, ముగ్గురు ఐ.ఐ.టి, ఎన్.ఐ.టి లలో సీట్లు సాధించిన విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఘనంగా సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. ఈ సందర్భంగా చీఫ్ విప్ జీవీ మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంపిక చేసుకొని, దాన్ని చేరుకునేందుకు శ్రద్ధగా చదివి విజయాన్ని అందుకోవాలని.. తద్వారా తల్లిదండ్రులకు, అటు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో గీతమ్స్ విద్యాసంస్థల కరస్పాండెంట్ మాలపాటి కోటిరెడ్డి, మండల విద్యాశాఖ అధికారి సయ్యద్ జఫ్రుల్లా, పివి. సురేష్, పఠాన్ అయ్యుబ్ ఖాన్, డైరెక్టర్లు, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రం తనిఖీ

ప్రజాశక్తి- మాచర్ల
అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు నాణ్యమైన ఆహారం అందివ్వాలని మాచర్ల మున్సిపల్ చైర్మన్ పోలూరి నరసింహారావు కార్యకర్తలు, ఆయాలకు సూచించారు. శాసనసభ్యులు జూలకంటి బ్రహ్మారెడ్డి ఆదేశాల మేరకు ఒకటి, రెండు వార్డుల అంగన్‌వాడీ కేంద్రాలు, అన్న క్యాంటీన్‌ను సోమవారం సందర్శించారు. ఆహారం నాణ్యతను పరిశీలించారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని హాజరు పట్టీని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు.

'చంద్రబాబు చొరవతో మిర్చి రైతులకు మేలు'

ప్రజాశక్తి - వినుకొండ
రాష్ట్రంలో మిర్చి రైతులను ఆదుకునేలా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న చర్యలపై ప్రభుత్వ చీఫ్ విప్, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హర్షం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు చొరవకు స్పందించి మార్కెట్ ఇంటర్‌వెన్షన్ పథకం కింద ఆదుకోవాలన్న కేంద్రం నిర్ణయం లక్షలాది మంది రైతులకు మేలు చేయనుందన్నారు. క్వింటా మిర్చికి కనీసం రూ.11,781 ధర ఇవ్వాలని కేంద్రం ఉత్తర్వులు కొండంత అండ కానున్నాయని, మిర్చి ఉత్పత్తి వ్యయం - మార్కెట్ ధరల మధ్య అంతరం తొలగించడానికి దీని ద్వారా అవకాశం లభిస్తుందన్నారు. ఈ సీజన్ ప్రారంభం నుంచి ధరల తగ్గుదలపై పది రోజులుగా రాష్ట్ర ప్రభుత్వం నిశితంగా పరిశీలిస్తూ, పరిష్కారాలపై ప్రయత్నం చేస్తోందని, వ్యాపారులతోనూ ముఖ్యమంత్రి సమావేశం నిర్వహించిన అంశాన్ని ఈ సందర్భంగా గుర్తుచేశారు. చంద్రబాబు నేరుగా రంగంలోకి దిగి కేంద్ర వ్యవసాయ శాఖమంత్రి, ప్రధాని దృష్టికి విషయాన్ని తీసుకుని వెళ్లడం ద్వారానే వేగవంతమైన పరిష్కారం లభించిందని తెలిపారు. కేవలం రాజకీయం కోసం దొంగదీక్షలు చేసే వారికి ఇవేవీ అర్థం కావంటూ వైసీపీ ఎమ్మెల్యే జగన్‌కూ ఈ సందర్భంగా చురకలు వేశారు. గడిచిన 5ఏళ్లలో ఎన్నోసార్లు మిర్చిరైతులకు గడ్డు పరిస్థితులు ఎదురైనప్పుడు జగన్ ఇలా ఎందుకు చేయలేకపోయారో చెప్పాలని నిలదీశారు.

కృష్ణవేణి పాఠశాలలో 'అబాకస్' వేడుక

ప్రజాశక్తి- మాచర్ల
పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో అబాకస్ వేడుక నిర్వహించారు. ఆకృతి ఎడ్యుకేషన్ ఫౌండర్ రాము , అబాకస్ ట్రైనర్ వేంకటేశ్వరరావు, పాఠశాల డైరెక్టర్ శివ, ప్రిన్సిపాల్ హనుమంతరావు తదితరులు ముఖ్య అతిథులుగా మాట్లాడారు. అబాకస్ ప్రాముఖ్యతను వివరించారు. అబాకస్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జిలు గౌరీ, నాగజ్యోతి, శ్రీలక్ష్మీ రెడ్డి, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు అంజయ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

'ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం'

ప్రజాశక్తి - క్రోసూరు
అధికారం కోసం కల్లబొల్లి మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను నిలువునా మోసం చేసిందని పెదకూరపాడు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నంబూరు శంకర రావు విమర్శించారు. సోమవారం ఆయన అచ్చంపేట లో చర్చి ప్రారంభోత్సవానికి వెళ్తూ క్రోసూరు పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు. ప్రజా సమస్యలపై పార్టీ తరపున నిరంతరం పోరాటం చేస్తానన్నారు. గత ప్రభుత్వం కన్నా మెరుగైన పథకాలు అందిస్తామని, ఇంటింటికి ఎంత మంది ఉంటే అంత మందికి సంక్షేమ పథకాలు అందిస్తామని పదే పదే చెప్పిన కూటమి నేతలు ప్రభుత్వం ఏర్పాటై తొమ్మిది నెలలైనా సూపర్ సిక్స్ ను అమలు చేయకపోవడం సిగ్గుచేటన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని హితవు పలికారు. రైతులు గిట్టుబాటు ధర లేక అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. ఇప్పటికే గ్రామాల్లో కూటమి ప్రభుత్వం పై వ్యతిరేకత వచ్చిందని అన్నారు. కార్యకర్తలు, నాయకుల అభిమానం మరువలేనిదని అన్నారు. అందరు కలిసి కట్టుగా ఉంది ఎటువంటి సమస్యనైనా పరిష్కరించుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఈదా సాంబిరెడ్డి, వెలది అప్పారావు, పెరుమాళ్లపల్లి కోటయ్య, పద్మ వెంకటేశ్వర రెడ్డి, అనుముల కోటిరెడ్డి, తిప్పిరెడ్డి అప్పిరెడ్డి, పాశం శ్రీనివాసరెడ్డి, షేక్ ఖాదర్, జడ్పీటిసి జమీలా గఫూర్ , మీరయ్య, కాల్వపల్లి సాంబిరెడ్డి, కృష్ణ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే శంకరరావు

సీనియర్ నాయకుడికి పరామర్శ

ప్రజాశక్తి- మాచర్ల
పట్టణంలోని 8వవార్డు వైఎస్‌ఆర్‌సీపీ సీనియర్ నాయకుడు యోహాన్ ఇటీవలన అనారోగ్యానికి గురవ్వడంతో ఆయనను మాజీ శాసనసభ్యులు, పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి సోమవారం పరామర్శించారు. అనంతరం అదే వార్డుకు చెందిన లాజరయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందటంతో వారి కుటుంబసభ్యులను పరామర్శించారు.

నిషేధిత ప్రదేశంలో పడవ ప్రయాణం చేస్తే చర్యలు

ప్రజాశక్తి - అమరావతి
మండల పరిధిలోని ధరణికోట పరిధిలో పడవ నడుపుకొనేందుకు అనుమతులు పొంది, అమరావతిలో నడుపుతున్న వారిపై తగిన చర్యలు తీసుకునేందుకు ఎంపీడీవో పార్వతి సోమవారం అమరావతి రేవుకు చేరుకున్నారు. అమరావతి నుంచి చెవిటికల్లు వెళ్లే పడవ వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనుమతులు లేకుండా ప్రయాణిస్తున్నందుకు తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పడవలో ప్రయాణం చేసే వారికి ఎలాంటి సేఫ్టీ లేవని ఉన్నత అధికారుల ఆదేశం మేరకు పడవదారులపై చర్యలు తీసుకుంటామన్నారు. టెండరు దారులు ఒకరు పడవ ప్రయాణం కొనసాగించేవారు ఎవరో అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనుమతులు లేకుండా పడవ ప్రయాణం కొనసాగిస్తే పడవల సీజ్ చేస్తామని ఎంపీడీవో పార్వతి హెచ్చరించారు.

'సిబార్'తో ఏపీ ఎస్ఆర్ఎం ఎంవోయు

ప్రజాశక్తి - మంగళగిరి రూరల్
రాష్ట్రంలో ఉత్తమ డెంటల్ కళాశాలగా పేరున్న సిబార్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ డెంటల్ సైన్సెస్ (సిబార్)తో ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ సోమవారం అవగాహన ఒప్పందం (ఎంవోయూ) కుదుర్చుకుంది. హెల్త్ కేర్ రీసెర్చ్ విషయంలోనూ, దంత సమస్యలు, వాటి పరిష్కారంపై ప్రజల్లో సమగ్ర అవగాహన పెంపొందించే విషయంలోనూ ఈ ఎంవోయూ ఉపకరిస్తుందని ఎస్ఆర్ఎం, సిబార్లు అభిప్రాయపడ్డాయి. సోమవారం యూనివర్సిటీలో జరిగిన అవగాహన ఒప్పంద సమావేశంలో యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఆర్ ప్రేమ్ కుమార్, సిబార్ ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకట రమణారెడ్డి, డీన్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ ఎంవోయూ పత్రాలపై సంతకాలు చేశారు. ఎంవోయూ నేపథ్యంలో సిబార్ ఇనిస్టిట్యూట్ ప్రగతిని, రీసెర్చ్ పురోగతిని వివరించారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ మనోజ్ కుమార్ ఆరోరా యూనివర్సిటీలో కొనసాగుతున్న పరిశోధనల పురోగతిని వివరించి అంతర్జాతీయ స్థాయిలో అత్యుత్తమ వర్సిటీగా ఏపీ ఎస్ఆర్ఎంను అభివృద్ధి పర్చడమే తమ ముందున్న లక్ష్యంగా పేర్కొన్నారు. రిజిస్ట్రార్ ఆర్.ప్రేమ్ కుమార్, రీసెర్చ్ డీన్ ప్రొఫెసర్ రంజిత్ రాపా, ఇంజినీరింగ్ స్కూల్ డీన్ డాక్టర్ సీవీ టామి యూనివర్సిటీలో జరిగే బోధన, పరిశోధనలతో పాటు మౌలిక సదుపాయాల గురించి వివరించారు. ఎంవోయూలో కీలకంగా వ్యవహరించిన ఈ సీ ఈ హెడ్ డాక్టర్ కేపీ సునీత ఎంవోయూ వివరాలను వెల్లడించారు. సిబార్ కళాశాలతో జరిగిన ఎంవోయూ వల్ల రెండు సంస్థల మధ్య పరిశోధనల పరంగా వేగం పెరిగే వీలుందన్నారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని పరస్పరం మార్చుకోవడం, సంయుక్త పరిశోధనలు, శాంపిల్స్ సేకరణలో డేటా కలెక్షన్, బయో మెడికల్ రీసెర్చ్, క్లినికల్ ట్రయల్స్, సంయుక్తంగా దంత వైద్య శిబిరాల నిర్వహణ వంటి కీలక అంశాల్లో పురోగతి పెరుగుతుందని డాక్టర్ సునీత పేర్కొన్నారు. ఆనంతరం ఒప్పంద పత్రాలను పరస్పరం మార్చుకున్నారు. ఈ సమావేశంలో సిబార్ డెంటల్ కళాశాలకు చెందిన డాక్టర్

కిరణ్ కుమార్, డాక్టర్ చంద్రశేఖర్, డాక్టర్ రవీంద్రనాథ్, ఎస్ఆర్ఎం వర్సిటీకి చెందిన డాక్టర్ జయశీలన్ డాక్టర్ పార్థసారథి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్రశంసలు
ఇండియన్ డెంటల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 15,16 తేదీల్లో ఢిల్లీ డాక్టర్ అంబేద్కర్ వర్సిటీలో డెంటల్ విభాగానికి చెందిన సృజనాత్మక పరిశోధనల కాన్ఫరెన్సు జరిగింది. ఈ సమావేశానికి హాజరైన ఏపీ ఎస్ఆర్ఎం విద్యార్థులు సిబార్ సహకారంతో తయారు చేసిన లేటెస్ట్ టెక్నాలజీ డెంటల్ చైర్‌ను ప్రదర్శించారు. దీన్ని తయారు చేయడంతో కృషి చేసిన విద్యార్థులు ఎం.కోటేశ్వరరావు, దారపురెడ్డి దివ్య దీక్షిత, ధారవత్ మాధురిలను ఎస్ఆర్ఎం వైస్ ఛాన్సలర్ మనోజ్ అరోరా అభినందించారు.

మార్కెటింగ్ రంగంలో కీలకంగా కృత్రిమ మేధస్సు

ప్రజాశక్తి - ఏఎన్‌యు
మారుతున్న ప్రపంచీకరణకు అణువుగా మార్కెటింగ్ రంగంలో కృత్రిమ మేధస్సు కీలకంగా మారే అవకాశాలు ఉన్నాయని విట్ విశ్వవిద్యాలయం అధ్యాపకులు సుహేల్ అహ్మద్ భట్ అన్నారు. విశ్వవిద్యాలయంలోని వాణిజ్య విభాగం ఆధ్వర్యంలో సోమవారం మార్కెటింగ్ రంగంలో కృత్రిమ మేధస్సు పాత్ర అనే అంశంపై అతిథి ఉపన్యాసం చేశారు. రాబోయే రోజుల్లో విద్యార్థులకు డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్ మాదిరి ఉద్యోగ అవకాశాలు పొందే అవకాశం ఉంటుందని వివరించారు. ఈ ఏడాది చివరికి దాదాపు 20 మిలియన్ల కొత్త ఉద్యోగ అవకాశాలు కృత్రిమ మేధస్సు వినియోగం ద్వారా సాధ్యపడుతుందని పేర్కొన్నారు. ఈ అవకాశాలను విద్యార్థులు సొంతం చేసుకోవాలంటే తప్పనిసరిగా కృత్రిమ మేధస్సు ను వినియోగించుకొని సాఫ్ట్ స్కిల్స్ ను పెంచుకోవాలన్నారు.

వర్సిటీని సందర్శించిన లిబియా దేశ ప్రతినిధి

ఏఎన్‌యు : ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయాన్ని లిబియా దేశ ప్రతినిధి సందర్శించారు. లిబియా ఎంబసీ నుంచి అకాడమిక్ అటాచిగా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ ఎజ్వలి ఈ పర్యటనలో ఉన్నారు. విశ్వవిద్యాలయంలో లిబియా విద్యార్థులకు బోధన, పరిశోధన అంశాలు, విద్యావిషయాల వివరాలు తెలుసుకునేందుకు ఆయన పర్యటన సాగింది. ప్రస్తుతం యూనివర్సిటీలో ఉన్న లిబియా విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. లిబియా విద్యార్థులకు వర్శిటీ అందిస్తున్న సౌకర్యాలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విశ్వవిద్యాలయంతో పరస్పర అవగాహన ఒప్పందం (ఎంఓయు) కుదుర్చుకునేందుకు ఇన్చార్జి విసి ఆచార్య గంగాధర రావు, ఇన్చార్జి రెక్టార్ శీలా మణిలను మర్యాదపూర్వకంగా కలిసి వివిధ విషయాలపై చర్చించారు.

బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు

ప్రజాశక్తి-మంగళగిరి
మార్చి 5 నుంచి 16వ తేదీ వరకు జరిగే మంగళగిరి శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలూ కలగకుండా కట్టుదిట్టమైన ఏర్పాట్లను అన్ని శాఖల సమన్వయంతో చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎ.రామకోటిరెడ్డి తెలిపారు. సోమవారం శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఆలయ ఈవో కార్యాలయంలో బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం వివిధ శాఖల అధికారులతో నిర్వహించారు. మార్చి నెల 13న రాత్రి కళ్యాణం, 14వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు రథోత్సవం ఉంటుందని ఈవో తెలిపారు. సమావేశంలో కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీకాంత్, పట్టణ ఎస్ఐ వి.శ్రీహరిబాబు, వైద్యాధికారి అనూష, ఫైర్ అధికారి వై.వెంకటేశ్వర్లు, ఎక్సైజ్, రెవెన్యూ, ఆర్టీసీ, ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.ర్యాలయంలో బ్రహ్మోత్సవాలపై సమీక్ష సమావేశం వివిధ శాఖల అధికారులతో నిర్వహించారు. మార్చి నెల 13న రాత్రి కళ్యాణం, 14వ తేదీ సాయంత్రం నాలుగు గంటలకు రథోత్సవం ఉంటుందని ఈవో తెలిపారు. సమావేశంలో కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ బి.శ్రీకాంత్, పట్టణ ఎస్ఐ వి.శ్రీహరిబాబు, వైద్యాధికారి అనూష, ఫైర్ అధికారి వై.వెంకటేశ్వర్లు, ఎక్సైజ్, రెవెన్యూ, ఆర్టీసీ, ఎలక్ట్రికల్ అధికారులు పాల్గొన్నారు.

'బడ్జెట్‌లో చేనేత రంగానికి రూ.2 వేల కోట్లు'

ప్రజాశక్తి-మంగళగిరి
రాష్ట్ర బడ్జెట్లో చేనేత రంగానికి రూ.2 వేల కోట్లు కేటాయించాలని చేనేత కార్మిక సంఘం నాయకులు కోరారు. రాష్ట్రవ్యాప్తంగా పిలుపులో భాగంగా మంగళగిరి పట్టణంలోని ఐహెచ్‌సి భవన్లో గల చేనేత జౌళి శాఖ కార్యాలయంలో సోమవారం అడిషనల్ డైరెక్టర్ కె.శ్రీకాంత్ ప్రభాకర్‌కు ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లలమర్రి నాగేశ్వరరావు, సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గజవల్లి వెంకటకృష్ణ బత్తూరి మోహనరావు, జిల్లా కమిటీ సభ్యులు ఇమ్మంది శ్రీనివాసరావు, నియోజకవర్గ సహాయ కార్యదర్శి గంజి శ్రీనివాసరావు తదితరులు కలసి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చేనేత రంగానికి రాష్ట్ర బడ్జెట్లో 2 వేల కోట్ల రూపాయలు కేటాయించాలని వారు డిమాండ్ చేశారు. సహకార సంఘాలకు తక్షణమే ఎన్నికలు నిర్వహించాలని, నేతన్న నేస్తం పథకాన్ని 24 వేల రూపాయల నుంచి 36 వేల రూపాయలకు పెంచి సొంత మగ్గం ఉన్నవారికి డిమాండ్ చేశారు. చేనేత రిజర్వేషన్ చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని, ప్రతి జిల్లాలోనూ చేనేత పార్కులు ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్రంలోనే అన్ని కార్మిక సంఘాలతో ప్రతి మూడు మాసాలకు ఒకసారి సమీక్ష నిర్వహించాలని తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి జిల్లాలోనూ కలెక్టర్ ఆధ్వర్యంలో అన్ని కార్మిక సంఘాలతో ప్రతి మూడు మాసాలకు ఒక్కసారి చేనేత సమస్యలపై సమీక్ష సమావేశాలు నిర్వహించి, చేనేత సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. చేనేత సహకార సంఘాలకు బకాయిలు ఉన్న 172 కోట్ల రూపాయలు వెంటనే విడుదల చేయాలని కోరారు.

అన్న క్యాంటీన్ పరిశీలన

ప్రజాశక్తి- తాడేపల్లి : ఎంటీఎంసీ కమిషనర్ ఎస్ కే ఆలీ భాష సోమవారం తాడేపల్లి పట్టణంలోని నులకపేటలో ఉన్న అన్న క్యాంటీన్‌ను సందర్శించారు. అక్కడ భోజనం చేస్తున్న వారితో మాట్లాడి, సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆహారం, శుద్ధమైన మంచినీరు సక్రమంగా అందుతుందా లేదా అని పరిశీలించారు. అనంతరం సమీపంలో ఉన్న వాటర్ పైలట్ ప్రాజెక్టును సందర్శించారు.

విధులు బహిష్కరించి న్యాయవాదుల నిరసన

ప్రజాశక్తి-తెనాలి
కేంద్ర ప్రభుత్వం నూతనంగా తెచ్చిన అడ్వకేట్స్ అమెండ్మెంట్ యాక్ట్ రద్దు చేయాలని కోరుతూ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు సోమవారం బహిష్కరించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షులు బేతాళ ప్రభాకర్ మాట్లాడుతూ న్యాయవాదుల హక్కులు హరించే విధంగా చట్టం ఉందని, రద్దు చేసేంతవరకు పోరాడతామన్నారు. దీనికి నిరసనగా రెండు రోజులపాటు న్యాయవాదులు విధులు బహిష్కరిస్తున్నట్లు తెలిపారు. సీనియర్ న్యాయవాది తాడిబోయిన శ్రీనివాసరావు మాట్లాడుతూ న్యాయవాదులకు, కక్షిదారులకు మధ్య అగాధం పెంచేదిగా అడ్వకేట్స్ అమెండ్మెంట్ యాక్ట్ ఉందని, జిల్లా ఫెడరేషన్ పిలుపుమేరకు నిరసన వ్యక్తం చేస్తున్నట్టు చెప్పారు. కార్యక్రమంలో న్యాయవాదులు బొల్లి మంత విజయ్ కుమార్, హరిదాసు గౌరీ శంకర్, బి ఆంజనేయులు పాల్గొన్నారు.

ఎల్పీజీ వినియోగదారులకు ఈకేవైసీ తప్పనిసరి

ప్రజాశక్తి-మంగళగిరి
ఎల్పిజి వినియోగదారులు తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని గ్యాస్ వినియోగదారులకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎల్పిజి డిస్ట్రిబ్యూటర్ల అసోసియేషన్ అధ్యక్షులు కె.శ్రీనాథ్ రెడ్డి కోరారు. సోమవారం మంగళగిరి పట్టణంలో గల రాయల్ బంక్వేట్ లో గ్యాస్ వినియోగదారులు తీసుకోవలసిన జాగ్రత్తలు, సలహాలపై జరిగిన అవగాహన కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న గ్యాస్ సిబ్బంది, డెలివరీ బాయ్స్ పథకాన్ని ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. త్వరలోనే కోటి సిలిండర్ల సరఫరా లక్ష్యాన్ని పూర్తి చేసి మహిళా మూర్తులకు కోటికాంతులు నింపాలనే చిత్తశుద్ధితో ఉన్నామని చెప్పారు. గ్యాస్ సిలిండర్ డెలివరీ తీసుకొను సమయంలో డెలివరీ బాయ్ చేత తప్పని సరిగా సిలిండర్ బరువు, లీకేజి చెక్ చేయించుకోవాలని కోరారు. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వ ఎల్పీజీ సబ్సిడీ పథకాలకు అర్హత పొందేందుకు ఈ కేవైసి తప్పనిసరిగా చేయించుకోవాలి అని గ్యాస్ వినియోగదారులను కోరారు. ఇందుకోసం ఎటువంటి రుసుమూ చెల్లించాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.

సామాజిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులను నియమించాలని వినతి

ప్రజాశక్తి - తుళ్లూరు : రాజధాని అమరావతి పరిధిలోని తుళ్లూరులో నిర్మించిన సామాజిక ఆరోగ్య కేంద్రానికి వైద్యులను నియమించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ కు స్థానిక బిజెపి నాయకులు సోమవారం సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. రూ.4 కోట్ల వ్యయంతో సామాజిక ఆరోగ్య కేంద్రం (30 పడకల ఆసుపత్రి) నిర్మాణం జరిగిందని వినతిపత్రంలో పేర్కొన్నారు. వైద్యులు, సిబ్బంది నియామకాన్ని పట్టించుకోకపోవడంతోపాటు వైద్య పరికరాలు సైతం సమకూర్చలేదని పేర్కొన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన కమిషనర్

ప్రజాశక్తి-మంగళగిరి
మంగళగిరి, తాడేపల్లి నగర పాలక సంస్థ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను నగర పాలక కమిషనర్ అలీం బాషా సోమవారం పరిశీలించారు. ఈ నెల 27 న జరగనున్న కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల ఎన్నికల నేపథ్యంలో నగర పాలక సంస్థ పరిధిలోని పలు పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. స్థానిక వీజేటీఎం కళాశాల, తాడేపల్లిలో గల కేంద్రాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక వసతులు కల్పించాలని ఇంజనీరింగ్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల విధుల్లో ఏ మాత్రం అలసత్వం వహించరాదని సూచించారు. కార్యక్రమంలో ఉప కమిషనర్ బి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

టికెట్ల ధర పెంపుపై అభ్యంతరాల స్వీకరణ

ప్రజాశక్తి-చేబ్రోలు
శ్రీ సహస్ర లింగేశ్వర స్వామి, శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానం ఆర్జిత సేవా టికెట్ల ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. దీనిపై ఎవరికైనా అభ్యంతరాలుంటే 15 రోజుల్లోగా దేవస్థాన కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు.

మహాశివరాత్రికి ప్రసాదాల పంపిణీ

ప్రజాశక్తి-మంగళగిరి
మంగళగిరి గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో ఈ నెల 26వ తేదీన మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని భగీరథ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేయనున్నట్లు ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు తెలిపారు. సోమవారం ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాల నుంచి మహాశివరాత్రి, కార్తీక మాసం, శివ ముక్కోటి పర్వదినాల్లో ప్రసాదాలు పంపిణీ చేస్తున్నామన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు కర్నాటి శివ సత్యనారాయణ, గండికోట అచ్చయ్య, నంద్యాల గోపాలకృష్ణ పాల్గొన్నారు.

వృత్తిదారుల సంక్షేమానికి రూ.2,500 కోట్లు కేటాయించాలి

ప్రజాశక్తి-మంగళగిరి
చేతివృత్తుల పరిరక్షణకు, వృత్తిదారుల సంక్షేమానికి కార్పొరేషన్ నిధులు కేటాయించి సబ్సిడీ రుణాలు మంజూరు చేయాలని చేతి వృత్తిదారుల సంఘ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.రామాంజనేయులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మంగళగిరి పట్టణంలోని సిపిఐ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో చేతివృత్తులను ప్రోత్సహించడంలో పాలక ప్రభుత్వాలు విఫలమయ్యాయని ఆరోపించారు. గొర్రెలు, మేకల అభివృద్ధికి, పెంపకం దారుల సంక్షేమానికి రాష్ట్ర బడ్జెట్లో 2500 కోట్ల రూపాయలు కేటాయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

గుండిమెడలో ఉచిత నేత్ర వైద్యశిబిరం

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్
రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ స్ఫూర్తితో టిడిపి తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్, ఎన్టీఆర్ వైద్య సేవ, శంకర్ కంటి ఆసుపత్రి సంయుక్త సహకారంతో ఎంటిఎంసి పరిధిలోని గుండిమెడ పంచాయతీ కార్యాలయం ఎదుట ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. సుమారు 100 మంది పరిసర ప్రాంతాల ప్రజలు కంటి వైద్య పరీక్షలు చేయించు కున్నారని కిరణ్ తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొన్న వారికి బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు చెప్పారు. అవసరమైన వారికి శస్త్ర చికిత్సలు విజయవాడ శంకర కంటి ఆసుపత్రిలో ఉచితంగా నిర్వహిస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ గుండిమెడ గ్రామ పార్టీ అధ్యక్షులు చిగురుపాటి సుబ్బారావు, అనుమోలు వీరాంజనేయులు, కొమ్మారెడ్డి వెంకటేశ్వరరావు, కాసరనేని అంకినీయుడు, డాక్టర్ రాధాకష్ణ, సిబ్బంది మొవ్వ అనిల్, జె కె శ్రీనివాస్, కోలా సునీల్, ఏలూరు సిద్ధూ పాల్గొన్నారు.

వర్సిటీ క్రీడాకారిణికి గోల్డ్ మెడల్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం క్రీడాకారిణి 38వ జాతీయ మహిళా క్రీడా పోటీలలో గోల్డ్ మెడల్ సాధించింది. జనవరి 28 నుండి ఈనెల 14 వరకు ఉత్తరాఖండ్‌లో జరిగిన 38వ జాతీయ మహిళల క్రీడలలో శ్రీ వెలగపూడి రామ కృష్ణ స్మారక కళాశాల సెకండ్ బి.సి.ఏ విద్యార్థిని నాగిడి గాయత్రి అద్వితీయ ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించినట్లు డైరెక్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ ప్రొఫెసర్ పి. పి. ఎస్. పాల్ కుమార్ తెలిపారు. ఈ మేరకు సోమవారం నాగిడి గాయత్రితో యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ పొఫెసర్ కే.గంగాధర్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. గంగాధర్ రావు గాయత్రిని అభినందించారు. యూనివర్సిటీకి మరిన్ని బంగారు పథకాలు తీసుకురావాలని కోరారు. ఎస్ వి ఆర్ ఎం కళాశాల (నగరం) వ్యాయామ అధ్యాపకులు వి.సాంబమూర్తి, యూనివర్సిటీ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

గాయిత్రిని అభినందిస్తున్న విసి తదితరులు

టాస్ వేస్తున్న ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ అనితాదేవి

అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులుగా రాణించాలి

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక టిజెపిఎస్ కాలేజిలో డిగ్రీ, పి.జి విద్యార్థులకు క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, చెస్, క్యారమ్స్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సి పాల్ డాక్టర్ ఎస్.అనితాదేవి మాట్లాడుతూ కళాశాల స్థాయిలో ప్రతి ఒక్క విద్యార్థి తమకు ఇష్టమైన క్రీడారంగంలో పాల్గొని వచ్చిన అవకాశాన్ని వినియోగిం చుకోవాలని అన్నారు. రెండ్రోజులపాటు జరిగే ఈ పోటీల్లో రెండో రోజు వెయిట్ లిఫ్టింగ్, పవర్ లిఫ్టింగ్, షాట్ పుట్, జావ్లిన్, లాంగ్ జంప్, హైజంప్, 100, 200,400,800 మీటర్ల పరుగు పందేలపోటీలు నిర్వహించడం జరుగుతుందని కళాశాల వ్యాయామ అధ్యాపకులు ఆర్. శివాజీ పేర్కొన్నారు. విద్యార్థులు అన్ని రంగాలలో రాణించాలనే లక్ష్యంతో ఇటువంటి క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు కళాశాల సెక్రటరీ, కరస్పాండంట్ కె.వి.బ్రహ్మం అన్నారు.కార్యక్రమంలో స్పోర్ట్స్ కన్వీనర్స్ డాక్టర్ యు.రవికుమార్, డాక్టర్ జె. వి.సుధీర్ కుమార్, మేజర్ పి.కుమార్ రాజా తదితరులు పాల్గొన్నారు.

కిట్స్ అక్షర్‌లో బీటెక్ విద్యార్థులకు అవగాహన సదస్సు

ప్రజాశక్తి-గుంటూరు

యనమదలలోని కిట్స్ అక్షర్ ఇంజినీరింగ్ కాలేజిలో బి.టెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు ప్రముఖ ఎంఎన్‌సి కంపెనీ స్కాలర్ బెంగుళూరు కంటెంట్ బ్రాండ్ లీడ్ జ్యోతి స్వరూప్ ద్వారా అవగాహనా సదస్సు నిర్వహించారు. 21వ శతాబ్దాఆన్ని శాశిస్తున్న కత్రిమ మేధస్సుతో కూడిన ఆధునిక సాంకేతిక విద్యపై పట్టు సాధించినప్పుడే విద్యార్థులు మంచి అవకాశాలను అందిపుచ్చుకుంటారని జ్యోతిస్వరూప్ అన్నారు. మొదటి సంవత్సరం నుంచే విద్యార్థులు చిన్నచిన్న సాంకేతిక అంశాలను నేర్చుకోవటం, నేర్చుకున్న దానిని నలుగురికి చెప్పటం ద్వారా, సోషల్ మీడియా ద్వారా తెలియచేయటం వల్ల మనలో నమ్మకం పెరుగుతుందన్నారు.ఎఐ, చాట్ జిపిటి వల్ల మనకు చాలా సమయం కలిసి వస్తుందన్నారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ కోయి సుబ్బారావు, సెక్రటరీ కోయిశేఖర్, డైరెక్టర్ గోగినేని సాంబశివరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రామకోటయ్య పాల్గొని విద్యార్థులు ఇలాంటి కార్యక్రమాలను సద్వినియోగపరచుకోవాలని తెలియజేశారు.

మాట్లాడుతున్న జ్యోతి స్వరూప్

కెఎల్‌పి స్కూల్లో ముగిసిన చెస్ టోర్నమెంట్

ప్రజాశక్తి-గుంటూరు

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని డాక్టర్ కెఎల్‌పి పబ్లిక్ స్కూల్లో ది ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ సహకారంతో ఈనెల 23న ఎపి స్టేట్ లెవల్ ఓపెన్ చెస్ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ పోటీలను పాఠశాల సెక్రెటరీ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ఏవో వెంకట్రావ్, ప్రిన్సిపాల్ జి.రత్తయ్య, చెస్ అసోసియేషన్ కార్యదర్శి వై.సుమన్ జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ పోటీలలో 264 మంది పాల్గొన్నారన్నారు. ఓవరాల్ బెస్ట్ క్రీడాకారులుగా కెఎల్‌పి విద్యార్థులు నిలిచారు. అనంతరం పోటీలలో గెలుపొందిన విజేతలకు ఆనంద్ చెస్ అకాడమీ ఫౌండర్ ఎం.సాంబశివరావు, న్యాయనిర్ణేత ఎం.గోపిదనాద్, స్కూల్ ఏఒ కె.వెంకట్రావు చేతులమీదుగా బహుమతులు అందజేశారు.

బహుమతి అందచేస్తున్న సాంబశివరావు తదితరులు

హైకోర్టులో కెఎస్ లక్ష్మణరావు ప్రచారం

ప్రజాశక్తి-గుంటూరు

ఉమ్మడి కృష్ణా-గుంటూరు జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గానికి జరుగుతున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ ఫ్రంట్ (పిడిఎఫ్) తరపున పోటీ చేస్తున్న కెఎస్ లక్ష్మణరావు సోమవారం హైకోర్టు ప్రాంగణంలో ప్రచారం చేశారు. బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ చిదంబరం, సీనియర్ న్యాయవాదులు, ఇతర న్యాయవాద మిత్రులు, వివిధ విభాగాల్లో పనిచేసే సిబ్బందిని కలిసి ఈనెల 27న జరిగే పోలింగ్‌లో తనకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. రాజ్యాంగ విలువలకు కట్టుబడి పని చేస్తానని, మండలిలో నిర్మాణా త్మక ప్రతిపక్ష పాత్రను కొనసాగిస్తామని చెప్పారు. కార్య క్రమంలో ఆలిండియా లాయర్స్ యూనియన్ (ఐలు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎన్.మాధవరావు, కార్యదర్శి నర్రా శ్రీనివాసరావు, హైకోర్టు కమిటీ ప్రధాన కార్యదర్శి యడవల్లి రమేష్, న్యాయవాదులు పాల్గొన్నారు.

ఐలు నాయకులు, న్యాయవాదులతో లక్ష్మణరావు

కెఎస్ లక్ష్మణరావుకు పౌర సంస్థల మద్దతు

ప్రజాశక్తి-గుంటూరు

కృష్ణ - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న నిష్కళంక నాయకుడు కె.ఎస్. లక్ష్మణరావును గెలిపించటం ద్వారా మండలిలో ప్రజావాణిని వినిపించే అవకాశం కల్పించాలని జైఆంధ్ర డెమోక్రటిక్ ఫోరం ప్రధాన కార్యదర్శి మేడా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. అవగాహన వ్యవస్థాపకులు కొండా శివరామిరెడ్డి అధ్యక్షతన సోమవారం గీతాకేఫ్‌లో జరిగిన ఆత్మీయ సమావేశంలో వివిధ పౌర సంస్థల నాయకులు పాల్గొని లక్ష్మణరావుకు మద్దతు తెలిపారు. మేడా శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రసంగిస్తూ కె.ఎస్.లక్ష్మణరావు గత నాలుగు దశాబ్దాలుగా సామాజిక, ఆర్థిక, రాజకీయ అంశాలపై నిరంతరం కృషి చేస్తూ, 14 సంవత్సరాలుగా ఎమ్మెల్సీగా ప్రజా సమస్యలపై తన గళాన్ని వినిపిస్తున్న కెఎస్ లక్ష్మణరావును గెలిపించు కోవాల్సిన అవసరం ఉందన్నారు. జనచైతన్య వేదిక అధ్యక్షులు వి.లక్ష్మణరెడ్డి మాట్లాడుతూ లక్ష్మణరావుపై కొందరు వ్యక్తిగత హననానికి పాల్పడుతున్నారని, మండలి ఎన్నికల్లో ఇటువంటి సంస్కృతి సరికాదన్నారు. 9 నెలల టిడిపి పాలనలో ప్రధాన హామీల్లో ఒక్కటీ అమలు కాలేదన్నారు. ఉద్యోగాల భర్తీ, ప్రాజెక్టులకు నిధులు లేవన్నారు. అవినీతి పెరిగిందన్నారు. లక్ష్మణరావు గెలుపు కోసం కుల, మత, వర్గ రాజకీయాలకతీతంగా కషి చేయాలని అంగ, అర్ధ బలాలను అధిగమించి తోడ్పాటును అందించాలని కోరారు. బంజారా హిల్స్‌లో ప్రభుత్వం ఇవ్వచూపిన కోట్ల విలువైన భూమిని తిరస్కరించి ముందు పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని చెప్పిన ఆదర్శ ప్రజాప్రతినిధి అన్నారు. కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత, అరసం జాతీయ అధ్యక్షులు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ కెఎస్ లక్ష్మణరావు ప్రజాప్రతినిధిగా వ్యక్తిగత స్వార్థం లేకుండా పేదలు, సామాన్యుల సమస్యల పరిష్కారానికి కృషి చేశారని చెప్పారు. అటువంటి వారు మండలిలో కానసాగాలన్నారు. అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ రాజకీయ, సామాజిక, సాంస్కతిక, ఆర్థిక విషయాలపై తన ప్రసంగాల ద్వారా నిరంతరం ప్రజలలో చైతన్యం కల్పిస్తున్నారన్నారు. రాజ్యాంగ చర్చా వేదిక కార్యదర్శి అవధానుల హరి మాట్లాడుతూ విద్యార్థులలో రాజ్యాంగం పట్ల అవగాహన కల్పించడానికి సదస్సులు, చర్చా గోష్టులు నిర్వహించడం, పుస్తకాలను ముద్రించి ఉచితంగా పంపిణీ చేయడం ద్వారా రాజ్యాంగ స్ఫూర్తిని కలిగిస్తున్నారన్నారు. ప్రోగ్రెసివ్ ఫోరం అధ్యక్షులు పి.వి. మల్లికార్జునరావు మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో, ప్రజా ఉద్యమాలలో నిరంతరం కనిపించే అతి కొద్ది మంది నాయకులలో కె.ఎస్.లక్ష్మణరావు ఒకరిని, ప్రజా సమస్యలపై జరిగే ధర్నాలు, ప్రదర్శనలు, నిరసన ర్యాలీలలో పాల్గొంటూ అనేక సందర్భాలలో అరెస్టు అయిన కె.ఎస్.లక్ష్మణరావుని పట్టభద్రులు ప్రలోభాలకు లోనుకాకుండా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నేస్తం సహ వ్యవస్థాపకులు టి.ధనుంజయ రెడ్డి, ఎస్‌హెచ్‌ఒ వ్యవస్థాపకులు డాక్టర్ టి.సేవాకుమార్, డాక్టర్ జాన్‌బాబు, డిబిఎఫ్ వ్యవస్థాపకులు కొరివి వినయ్‌కుమార్, బ్యాంకు యూనియన్ నాయకులు ఎం.సాంబశివరావు, జెవివి నాయకులు జి.వెంకట్రావు, కాపు శ్రీనివాస్, పాములురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మేడా శ్రీనివాసరావు

పట్టభద్రులారా.. ఆలోచించి ఓటేయండి : ఆప్, వివిధ సంఘాల విజ్ఞప్తి

ప్రజాశక్తి-గుంటూరు

కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజక వర్గానికి ఈనెల 27న జరిగే ఎన్నికల్లో ఓటర్లు ఆలోచించి ఓటేయాలని, విద్యావేత్త, మేధావి, రాజకీయాలకు అతీతంగా ప్రజా సమస్యలపై పనిచేసే కెఎస్ లక్ష్మణరావుకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని, ఆప్, ప్రజాలోచన వేదిక, లోక్‌సత్తా నాయకులు విజ్ఞప్తి చేశారు. స్థానిక బ్రాడీపేట ఎస్‌హెచ్‌ఒ సమావేశ మందిరంలో ప్రజాఆలోచన వేదిక ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆప్ నాయకులు, ప్రముఖ రచయిత కందిమళ్ల శివప్రసాద్ మాట్లాడుతూ గత 14 ఏళ్లుగా ఉద్యోగ, ఉపాధ్యాయ, నిరుద్యోగ, కార్మిక, మహిళ, రైతాంగ సమస్యలపై నిరంతరం ప్రజా గళం వినిపించిన లక్ష్మణ రావును గెలిపించుకోవాలని కోరారు. లోక్‌సత్తా ఉద్యమ సంస్థ నాయకులు వల్లూరి సదాశివరావు మాట్లాడుతూ పెద్దల సభలో ప్రజల తరఫు మాట్లాడేందుకు పార్టీలతో సంబంధం లేకుండా ప్రజల కోసం అహర్నిశలు పనిచేసే లక్ష్మణరావుకు గెలిపించాలని కోరారు. న్యాయవాది డి.శరత్ మాట్లాడుతూ ఐదుగురు ముఖ్యమంత్రుల కాలంలో ఎమ్మెల్సీగా పనిచేసి, ప్రలోభాలకు లొంగకుండా నిలిచిన లక్ష్మణరావు గెలుపు ఇప్పుడు ఎంతో అవసరం అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రజాలోచన వేదిక అధ్యక్షులు మేడూరి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పట్టభద్రులు ఎటువంటి ప్రలోభాలకు, ఒత్తిళ్లకు లోనుకాకుండా ఓటు వేయాలని, లక్ష్మణరావును గెలిపించాలని కోరారు.కార్యక్రమంలో విద్యావేత్త రమణ్‌బాబు, లాయర్ సంగటి శ్రీనివాసరెడ్డి, బిసి ఉపాధ్యాయ సంఘ నేత ఎస్ సత్యనారాయణ, షేక్ ఖాసిం, గుంటుపల్లి హేమకాంత్, సాదినేని సురేష్, మాల్యాద్రి, ఎస్తేర్ రాణి వివిధ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కందిమళ్ల శివప్రసాద్